దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 246 | ది. 6-12-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ధాన్యం కొనుగోలులో ఒక్క రైతూ ఇబ్బంది పడకూడదు

### నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు : సీఎం చంద్రబాబు

- 26 జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్
- పౌర సరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష
- రాష్ట్రంలో ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు
- నేటికి 1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్లు చెల్లింపులు
- గతేడాది ఈ సమయానికి 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ
- ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుతో రికార్డు





**అమరావతి, డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ధాన్యం కొనుగోలులో రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు నిర్లక్ష్యం, రైస్ మిల్లర్ల సహాయ నిరాకరణ వల్ల రైతులు ఇబ్బంది పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి ఎన్నిఇబ్బందులుపడ్డారో చూశామని, అందుకే ఈ సారి ధాన్యం కొనుగోళ్లలో సమూల మార్పులు తీసుకొచ్చామని చెప్పారు.

**ఏ రైసు మిల్లులో అయినా అమ్ముకునే సౌలభ్యం :** ధాన్యం అమ్మే రైతులు ఏ మిల్లుకు అయినా ధాన్యం పంపవచ్చు. గతంలో ప్రభుత్వం సూచించిన మిల్లులకు మాత్రమే రైతులు ధాన్యం పంపాల్సి ఉండేది. నాడు నెలల తరబడి ధాన్యం డబ్బులు రైతులకు జమ అయ్యేవి కావు. కానీ కూటమి ప్రభుత్వం 24 గంటల నుంచి 48 గంటల్లోపే ధాన్యం డబ్బు చెల్లిస్తోంది. రైతులు వాట్సాప్ ద్వారా తమ పంటను అమ్ముకునే సౌకర్యాన్ని కల్పిచింది. సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు రైతులు, మిల్లర్లు, అధికారులతో ఉమ్మడిగా కమిటీలు ఏర్పాటు చేసింది.

**అధికారులు, ఉద్యోగులదే బాధ్యత :** ధాన్యం సేకరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వ తీసుకొచ్చిన ఈ విధానాలను సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కింద స్థాయి ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బందిపై ఉందని ముఖ్యమంత్రి అన్నారు. డ్రయర్ల (ధాన్యం ఆరబెట్టే యంత్రాలు) ఏర్పాటు ద్వారా తేమ విషయంలో తలెత్తుతున్న సమస్యలు ఎంతవరకు పరిష్కారం చూపవచ్చు అనేది కూడా చూడాలని సిఎం సూచించారు.

**37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం :** సమీక్షలో ధాన్యం సేకరణ వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 1.51 లక్షల మంది రైతుల నుంచి 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. నేటికి రూ.2,331 కోట్లు రైతులకు చెల్లించారు. ఇందులో రూ. 2,202 కోట్లు 24 గంటల్లో చెల్లించగా, మిగిలిన రూ.128 కోట్లు 48 గంటల వ్యవధిలో చెల్లించారు.

**అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో కొనుగోలు :** మొత్తం 14 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు చేస్తుండగా, అందులో తూర్పు గోదావరి జిల్లాలో 1.84 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమ గోదావరిలో 1.81 లక్షల మెట్రిక్ టన్నులు, ఏలూరు జిల్లాలో 1.69 లక్షల మెట్రిక్ టన్నులు. కోనసీమలో 1.44 లక్షల మెట్రిక్ టన్నులు, కృష్ణాలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. వీటితో పాటు మరో 9 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుపుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ సమయానికి కేవలం 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చెయ్యగా, ఇదే సమయానికి ఈ ఏడాది నేటికి 10,59,457 మెట్రిక్ టన్నుల ధాన్యం కోనుగోలు చేశారు. అంటే గతేడాది కంటే రెంట్టింపు మొత్తంలో ఈ ఏడాది ధాన్యం కొనుగోలు జరపడంతో పాటు, 48 గంటల వ్యవధిలోనే మొత్తం 1.45 లక్షల మంది రైతులకు డబ్బులు చెల్లించడం జరిగిందని అధికారులు వివరించారు. తుఫాను ప్రభావం కారణంగా ఆందోళన చెందుతున్న రైతుల్ని అర్థం చేసుకుని, మరింత వేగంగా పెద్దఎత్తున ధాన్యం కోనుగోలు చేస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం ధాన్యం సేకరణలో గత 10 రోజుల్లోనే 60 శాతం జరిపినట్లు అధికారులు తెలిపారు.

**ధాన్యం సంచుల కొరత రానివ్వొద్దు :** రైతులు ధాన్యం సంచుల కోసం ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. వాట్సప్ ద్వారా కొనుగోళ్లు అని చెప్పాం.. దాని అమలు సక్రమంగా అవుతుందా లేదా.. ఫలితాలు ఎలా ఉన్నాయి

## సంవత్సరంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు..

● నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తాం... ● ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు ప్రత్యేక కోటా... ● గతంలోని ఇందిరమ్మ ఇళ్ల రుణాలు మాఫీ... ● కేసీఆర్ పెద్దరికాన్ని నిలుపుకోవాలి.. ప్రతిపక్ష నేతగా సలహాలు ఇవ్వాలి.. ● చిన్న పిల్లల్లా వ్యవహరిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు తీరు మార్చుకోవాలి.. ● ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ● ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మాణం ● తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ సహా ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం





**హైదరాబాద్,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికి రూ.5 లక్షలు ఇస్తున్నామని.. దేశంలో ఇంత మొత్తం కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు. ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలని, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇళ్లు నిర్మించి ఇచ్చారని సీఎం తెలిపారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని సీఎం అన్నారు. కూడు.. గూడు.. గుడ్డ... నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని, ఇళ్ల నిర్మాణం చేపట్టారని సీఎం తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు కేటాయిస్తే.. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ.1.25 లక్షలకు చేరిందని... పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా.. గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ.5 లక్షలు అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేస్తామని, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇళ్లు కేటాయించారని, ఆ తర్వాత వారికి ఇళ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు... ఆదిలాబాద్‌లోని గోండులు... భద్రాచలంలోని కోయలు.. ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో.. తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదని, అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్‌లు నిర్మిస్తామని.. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు...

**కాంగ్రెస్ ప్రభుత్వానివి 25 లక్షల ఇళ్లు.. బీఆర్ఎస్‌కు 65 వేల ఇళ్లు...** 2004 నుంచి 2014 వరకు పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను పిట్ట గూళ్లని.. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో కేవలం లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రారంభించి 65 వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని సీఎం విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇళ్ల పూర్తికి తాము రూ.195 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదని... కానీ ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్నినిర్మించుకున్నారని, గజ్వేల్, జన్వాడల్లో ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్ది భూమి కేటాయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేదని, ఆయన చెప్పినట్లు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదని.. కానీ కాలనీకో బెల్టు షాపు పెట్టారని సీఎం విమర్శించారు.

## ఉద్యోగసంఘం రామిరెడ్డికి బాటిళ్ల ఖర్చే మిగిలింది !



**విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** సెక్రటేరియట్ క్యాంటిన్ ను తమ వర్గం వారితో నింపేయాలని అనుకున్న జగన్ భక్త ఉద్యోగ సంఘం నేత వెంకట్రామి రెడ్డికి ఖర్చులయ్యాయి కానీ ఒక్క పోస్టుకూ తన మద్దతుదారుడ్ని గెలిపించలేకపోయారు. క్యాంటిన్ కు మొత్తం పన్నెందు మంది డైరక్టర్లు ఉంటారు. వారిలో ఒక్కరంటే ఒక్కర్నీ కూడా తన వర్గీయుడ్ని గెలిపించుకోలేకపోయారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన వారు పదకొండు మంది గెలిస్తే.. ఓ స్వతంత్ర అభ్యర్థి మరొకటి గెలిచారు. వైసీపీ ఓడిపోయినా ఉద్యోగుల్లో తన పలుకుబడి తగ్గలేదని నిరూపించేందుకు వెంకట్రామిరెడ్డిచేయని ప్రయత్నం లేదు.. పెద్ద ఎత్తున ఉద్యోగులకు మందు పార్టీలు ఇచ్చారు. కానుకలు ఇచ్చారు. కానీ అందరూ అన్నీ తీసుకున్నారు. పార్టీలకు వచ్చారు. కానీ ఓట్లు మాత్రం వేయలేదు. దీంతో ఆయనకు షాక్ తగిలినట్లయింది. ఇప్పటికే సస్పెన్షన్ లో ఉన్న ఆయన తన ఉద్యోగ సంఘాన్ని రిస్క్ లో పెట్టారు. ప్రభుత్వం దాన్ని రద్దు చేసే ఆలోచనలో ఉంది. త్వరలో జరగనున్న సచివాలయ ఉద్యోగ సంఘం ఎన్నికలలోనూ వెంకట్రామిరెడ్డి పోటీ చేయాలని అనుకుంటున్నారు. కానీ ఇపుడు వచ్చిన ఫలితంతో ఆయన తప్పుకునే అవకాశాలు ఉన్నాయి. గతంలో జగన్ రెడ్డికి తాను చాలా దగ్గర అని ఎవరికి ఎలాంటిపనులు కావాలన్నా చేయిస్తానని చెప్పి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. తర్వాత మరోసారి గట్టి పోటీ ఎదుర్కొని గెలిచారు. ఈసారి మాత్రం ఆయన పోటీ చేసే అవకాశం ఉండే పరిస్థితి లేదు.

## 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు

● రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు



**అమరావతి,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ఈ నెల 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించను న్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.ని మ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్దరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నా రు. సాగునీటి సంఘాలకు మూడు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని, తొలి రోజు సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ కమిటీకు, మూడో రోజు ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పధంతో పనిచేసే వ్యక్తులు ఈ సంఘాలకు ప్రతి నిధులుగా ఉండటం ఎంతో అవసరమని, అటు వంటి ఎన్నికల్లో ఎటు వంటి వర్గ, పార్టీ పోరు లేకుండా సాధ్యమైనంత మేర ఏకగ్రీవంగా ప్రతి నిధులను ఎన్నుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దేశానికి వెన్నెముఖ అయిన రైతాంగం సంక్షేమాన్ని కాంక్షిస్తూ 2015 లో తమ ప్రభుత్వం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి ఎన్నికల ద్వారా ప్రతి నిధులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం వాటి విలువను గుర్తించ కుండా 2020లో సాగు నీటి సంఘాలను అన్నింటినీ రద్దు చేయడం జరిగిందన్నారు. రైతులు, వ్యవసాయం పై గత ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యదోరణికి ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం సాగు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు ఎటు వంటి నిధులు విడుదల చేయకుండా ప్రాజెక్టులను అన్నింటినీ గాలికి వదిలేసిందన్నారు. ఫలితంగా గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకు పోవడం జరిగిందన్నారు. ఈ మధ్య రైవస్ కెనాల్ గేటు కూడా కొట్టుకు పోయినట్లు ఆయన తెలిపారు. అటు వంటి పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకై తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజక్టుల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జగన్ పిలుపు వెనుక ప్లాన్ అదే-యనమల రామకృష్ణుడు హింట్..!



**విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా డిసెంబర్ 11, 27, జనవరి 3వ తేదీల్లో రాష్ట్రవ్యాప్త నిరసనలకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. దీనిపై ఇవాళ టీడీపీ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు చేశారు. జగన్ నిరసనల పిలుపు వెనుక ఉన్న కారణాల్ని ఆయన వెల్లడించారు. అదే సమయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని యనమల కోరారు. ఇంతకీ జగన్ ఇచ్చిన పిలుపు ఏంటి ?, దానికి యనమల కౌంటర్ ఏంటో ఓసారి చూద్దాం.. డిసెంబరు 11న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కలెక్టర్ల కార్యాలయాల వద్ద వైయస్సార్సీపీ రైతుల ప్రదాన సమస్య అయిన ధాన్యం సేకరణలో అన్యాయం, కనీస మద్ధతు ధర కల్పన డిమాండ్లతో పాటు పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న రూ.20వేల ఇవ్వాలని డిమాండ్ చేయాలని జగన్ పిలుపునిచ్చారు. వీటితో పాటు ఇప్పటివరకు రైతులకు అందుతున్న ఉచిత పంటల బీమాను రైతులకు వర్తింప జేయాలన్న డిమాండ్ తో రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వబోతున్నారు. ఆ తర్వాత చంద్రబాబు సర్కార్ కరెంటు ఛార్జీల బాదుడే బాదుడు కార్యక్రమానికి నిరసనగా డిసెంబరు 27న ఆందోళన చేపట్టాలని జగన్ మరో పిలుపునిచ్చారు. కరెంటు ఛార్జీలు తగ్గిస్తానని ఇచ్చిన హామీ విస్మరించి పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించమని, జనవరిలో పెంచబోయే కరెంటు ఛార్జీలు కూడా తగ్గించమని డిమాండ్ చేయనున్నారు. ఇప్పటికే రూ.6వేల కోట్ల బాదుడుతో పాటు, మరో నెలలో మరో రూ.9వేల కోట్ల ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని డిమాండ్ చేస్తూ జిల్లాల్లో ఎస్ఈ కార్యాలయాలతో పాటు, సీఎండీ కార్యాలయాల వద్ద ప్రజల తరపున, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించమని వినతి పత్రాలు ఇస్తారు. అలాగే జనవరి 3న అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళన చేపట్టనున్నారు. దీనిపై యనమల తీవ్రంగా స్పందించారు. జగన్ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకే ఇలా నిరసనలకు పిలుపునిచ్చారని యనమల తెలిపారు. గతంలో ఆయన తండ్రి వైఎస్ కూడా చెన్నారెడ్డి హయాంలో ఇలాంటి పనులే చేశారని ఆరోపించారు. జగన్ పిలుపు హాస్యాస్పదంగా ఉందని, వైసీపీ హయాం సమస్యల్ని తమ ప్రభుత్వానికి అంటగట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఆయన అరాచక పాలనను ఆరు నెలల క్రితమే ప్రజలు తిరస్కరించిన విషయాన్ని గుర్తించాలని యనమల కోరారు.

## ఏపి ప్రభుత్వంతో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం

- అంతర్జాతీయస్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ
- ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలకు గూగుల్ సహకారం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ అవగాహన ఒప్పందం



**అమరావతి,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఎపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ నడుమ సచివాలయంలో అవ గాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం అంతర్జాతీయంగా ఎఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్ లు, సాంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఎఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఎఐ&ఎంఎల్ సొల్యూషన్స్ ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది. AI ఆధారిత వ్యవస్థలో ఆర్థిక వృద్ధి చెంద డానికి అవసరమైన శిక్షణ, వనరులను యువతకు అందించడం ద్వారా నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. దీంతోపాటు AI రంగంలో అధునాతన ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. ఎంఓయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఈడిబి సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సీఈఓ దినేష్ కుమార్, ము ఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.

**చంద్రబాబు ఆలోచనల అమలుకు దోహదం..** పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఎపి ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఎఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఎఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి Google కట్టుబడి ఉంది. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నది తమ లక్ష్యం. ఎఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి Google కట్టుబడి ఉంది.

# పాల ఉత్పత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి కృష్ణా మిల్క్ యూనియన్ కృషి



**పెడన,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని కృష్ణ మిల్క్ యూనియన్ జిల్లా చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు నడుపూరు సంఘం నందు 2024-25 ఆర్థిక సంవత్సరంలో కృష్ణా మిల్క్ యూనియన్ రెండోవ విడత నాలుగు మాసాల (ఆగస్టు నుండి నవంబర్ వరకు) యూనియన్ 10శాతం ధర వ్యత్యాసం బోనస్ పంపిణీ కార్యక్రమానికి గురువారం నాడు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గుడ్లవల్లేరు క్లస్టర్ పరిధి లోని సంఘాలకు రూ 60,23,326 బోనస్ చెక్కులను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వల్ల ఆర్థికంగా నష్టం సంభవించినప్పటికి పాడి రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పాల ధరను కేజీ ఫ్యాట్ నకు రూ. 20 పెంచి బోనస్ తో కలుపుకొని కేజీ ఫ్యాట్ నకు రూ 902 ధర ఇవ్వడం జరుగుతుందన్నారు.అదే విధంగా పాడి పశువులలో వచ్చే తిరగ పొల్లుట సమస్యలు తగ్గించడం పాడి పాశువులలో పోషక ఆహార లోపాన్ని తగ్గించడం పాడి పరిశ్రమ మిద పాడి రైతులలో యువ శక్తి కి ఆసక్తిని కలిగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చలసాని తెలిపారు. అలాగే పాల ఉత్పత్తి దారుల పశువులకు ఇన్సూరెన్స్ పాడి రైతులకు ఎ సి టీ ఇన్సూరెన్స్ క్షీర బంధు కళ్యాణమస్తు ప్రతిభ వంటి పథకాలతో పాటు పాడి రైతుల కోసం ఆరోగ్య వైద్య శిబిరాలు నాణ్యమైన పశు దాణా జలగ మందులను మంచి నాణ్యమైన బ్రీడెడ్ సెమెన్ ను మంచి పోషక విలువలు కలిగిన మినరల్ మిక్చర్ కాల్షియం లను పాల ఉత్పత్తి దారులకు మార్కెట్ కంటే తక్కువ ధరకు పాల ఉత్పత్తి దారులకు అందిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ పాలక వర్గ సభ్యులు పెడన జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘ అధ్యక్షులు అత్మూరి రత్న మోహనరావు ఇతరసంఘాల అధ్యక్షులు జన్ను సీతయ్య మోత్కూరి వెంకటేశ్వరావు ఊచా జ్వాలాబాబు ముక్కు వీర వెంకటేశ్వరావు నెక్కంటి వెంకట సుబ్బారావు సమ్మెట శివాజీ కాగిత వెంకటరావు సూపర్ వైజర్స్ పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# గాంధేయ వాదులు ఏకం కావాలి

● మహనీయుల జ్ఞాపకాలను కాపాడుకుందాం ● మన వారసత్వ సంపన్నత ను కాపాడుదాం



**విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** గాంధేయవాదులు ఏకం కావాలని, మన వారసత్వ సంపన్నతను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉందని ఏపీ సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షుడు నీలం రాంబాబు నాయడు, జాతీయ అధ్యక్షుడు చందన్ పాల్, మేనేజింగ్ ట్రస్టీ షేక్. హుస్సేన్ అన్నారు. గురువారం విజయవాడ జింఖాన గ్రౌండ్ లో ఏపీ సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో సామాజిక సత్యా గ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారణాసి(కాశీ) లో 1948 లో సర్వ సేవా సంఘ్ 12.89 ఎకరాల సొంత స్థలం కొనుగోలు చేసిందన్నారు. ఆ స్థలంలో మహనీయులు మధుర జ్ఞాపకాలతో కూడిన గాంధీ సామాజిక సేవా కుటీర సముదాయాలు(సర్వ సేవా సంఘ్ కాంప్లెక్స్) సుమారు 42 పురాతన కట్టడాలను, మహనీయుల జ్ఞాపకాలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కూల్చివేసి, ఆ స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. ఈ ఘటన ను ప్రతిఘటిస్తూ దేశ వ్యాప్తంగా గాంధేయ వాదులంతా ఏకమై సత్యా గ్రహ దీక్ష చేస్తున్నారని తెలిపారు. వారణాసి లో 100 రోజుల సత్యా గ్రహ దీక్షలు జరుగుతున్నాయని, దీనిలో భాగంగానే మన విజయవాడ జింఖాన గ్రౌండ్ లో ఉదయం 6 గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు ఒక రోజు దీక్ష చేపట్టామని చెప్పారు. ఏపీలో గాంధేయ వాదులను ఏకం చేసి సామాజిక సత్యాగ్రహ దీక్ష చేపట్టామని అన్నారు. మన స్వతంత్ర సాధించుకునే క్రమంలో ఎన్నో ఆయుధ, సాయుధ, శాంతియుత పోరాటాలు జరిగాయని, వాటి ద్వారా మహాత్మా గాంధీజీ, ఆచార్య వినోభా భావే, సుభాష్ చంద్రబోస్, చంద్ర శేఖర్ ఆజాద్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సరోజిని నాయడు, లాల్ బహదూర్ శాస్త్రి, జయప్రకాష్ నారాయణ్ లాంటి ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సాధించిన స్వాతంత్రం లో మనం అనుభవిస్తున్నామన్నారు. వారు వదిలిన వెళ్లిన జ్ఞాపకాలను మెల్లమెల్లగా చెరిపేసుకుంటున్నామని అన్నారు. అందుకే మననంతా ఏకమై, మనవంతు కర్తవ్యంగా మన ప్రజలను, మన ప్రభుత్వాలను జాగృతం చేసి మహనీయులు మనకు వారసత్వం విడిచి వెళ్లిన సామాజిక, సాధికారిక చిహ్నాలను, వారి మధుర జ్ఞాపకాలను సంరక్షించుకోవాలని చెప్పారు. ఇదే అందరి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల గాంధేయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాజిల్లా జంప్ రోప్ జట్ల ఎంపికలు



**గన్నవరం, డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలోని గన్నవరం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం ఉదయం కృష్ణాజిల్లా జంప్ రోప్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా జట్ల ఎంపికలను నిర్వహించినట్లు జంప్ రోప్ సంఘ అధ్యక్షులు నాగ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ తాడాట ఆడటం వలన విద్యార్థులకు ఎన్నో రకాలైన ఉపయోగాలు ఉన్నాయని , శారీరకంగా అందరూ మానసికంగా బలంగా గాను ఉంటారని అన్నారు. ఇక్కడ ఎంపికైనా క్రీడాకారులు డిసెంబర్ 14, 15 తేదీలలో అన్నమయ్య జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, కృష్ణ ప్రియా, మీరా సాహెబ్ , గీత, విజయ్కుమార్ గోగులముడి , శ్రీలత, కవిత, రత్న శేఖర్, హనీష్ పాల్గొన్నారు.

# 50 వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



**గిద్దలూరు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** మండలం లోని ముండ్లపాడు గ్రామానికి చెందిన నున్నా సోమలింగం ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి నున్నా వసుంధరకు రూ. 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తమ పరిస్థితిని తెలుసుకుని తమకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కి ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, రామచంద్రారెడ్డి, శ్రీను తదితరులు పాల్గోన్నారు..

# మదర్ థెరిస్సా "సేవారత్నలి అవార్డ్ అందుకున్న యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి




**గిద్దలూరు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** కడప జిల్లా పోరుమామిళ్ల గత 30 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా నిస్వార్థ సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులకు పోరుమామిళ్ల పట్టణంలోని బ్లెస్ట్ బ్రేయాన్ ఆశ్రమము నందు మధర్ థెరిస్సా ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా మథర్ థెరిస్సా సేవా రత్న పురస్కారం అందించారు. స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి ప్రతి ఒక్కరిని అభినందించాలనే సంకల్పంతో ఈరోజు స్వచ్ఛంద సేవకులకు అవార్డ్స్ తో సత్కరించారు ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికిఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి చిత్తా రవి ప్రకాష్ రెడ్డి చిత్తా శేఖర్ రెడ్డి చేతుల మీదుగా. మథర్ థెరిస్సా సేవారత్న అవార్డ్ అందుకోవడం జరిగినది. పురస్కారం అందుకున్న అనంతరం బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్ధంగా సేవ చేస్తూ సేవలో సంతోషాన్ని వెతుక్కుంటూ జీవనం సాగిస్తూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు సద్గురువులు పరమపూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ నేర్పిన మంచి మాటలు ఆచరిస్తూ ముందుకు సాగుతూ చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ పురస్కారమే కాకుండా గతంలో కూడా చాలా పురస్కారాలు పలు రకాల స్వచ్ఛంద సంస్థల వారు పిలిసి సత్కరించారన్నారు అవన్నీ కూడా జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఆధ్యాత్మికంగా విద్య నేర్పిన సద్గురువుల యొక్క గొప్పతనమని బి యస్ నారాయణ రెడ్డి తెలిపారు.నాకు అవార్డ్ అందించిన చిత్తా రవిప్రకాష్ రెడ్డి కి ధన్యవాదములు.అన్ని సేవలకన్నా ప్రముఖంగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించటం ద్వారా చాలా చాలా మంచి పేరు వచ్చిందన్నారు.అలాగే నైపుణ్యత కలిగినవారికి అన్ని శాఖలనుండి ప్రథమ స్వాతంత్ర్య సామ్రాయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ తరుపున 300మందికి పైగా నరసింహారెడ్డి చిత్రపటం షాలువాతో సత్కారిచామన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు స్వచ్ఛంద సంస్థల యాజమానులు పాల్గొన్నారు

# నతరత్నకళా మందిర్ సేవలు ప్రశంశనీయం..



**కాకినాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** నతరత్న కళా మందిర్ సంస్థ చేస్తున్న సాంస్కృతిక సేవలు అభినందనీయమని సినీనటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. కాకినాడ ఒక కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సినిమా నటుడు హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు నటరత్న కళామందిర్ చంద్రమౌళి, తురగా సూర్యరావు బాలకృష్ణకు స్వాగతం పలికినారు.సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతు నటరత్న కళా మందిర్ ద్వారా ఎన్నో కార్యక్రమలు చేస్తున్న చంద్రమౌళి,తురగా సూర్యారావుని అభినందించినారు. ఈ కార్యక్రమం లో తురగా సూర్యారావు,ఎంఎస్. కుమార్,పి. గోపికృష్ణ వున్నారు.

# ఘంటసాల జయంతి సందర్భంగా పాటల పోటీలు

**విజయవాడ, డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ఘంటసాల జయంతిని పురస్కరించుకుని డిసెంబర్ 7 మధ్యాహ్నం 1 - 3.00 గం.ల మధ్యలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లోని వాకర్స్ అసోసియేషన్ హాల్ లో పాటల పోటీలను నిర్వహిస్తున్నామని ఘంటసాల సంగీత కళా సమితి కార్యదర్శి సి.వి.ఎస్.ఎన్.శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకుని, ఇందులో పాల్గొనవచ్చన్నారు. ఆనాటి గాన గంధర్వుడు ఘంటసాల పాడిన పాటలు ఇందులో పాడాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీల్లో 20-30 సం.ల మధ్య వయస్సు వారు పాల్గొనటానికి అర్హులన్నారు. ఈ పోటీల్లో ప్రవేశానికి ఎటువంటి రుసుము లచెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మొబైల్ : 9246338705 కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. అదేరోజు సాయంత్రం 6 గం.ల నుండి హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారికి అవార్డులు అందించడం జరుగుతుందన్నారు.

# మహిళలు మరియు బాలల భద్రత మరియు రక్షణ ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం






**విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** మహిళలు, బాలల భద్రత వారి రక్షణే ప్రధాన ధ్యేయంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యంగా నిస్సహాయ స్థితిలో ఉన్న నేపథ్యాల నుండి వచ్చిన మరియు వివిధ రకాల హింసలకు గురవుతున్న మహిళలు మరియు బాలల భద్రత కోసం ప్రభుత్వం అవసర మైన అన్ని చర్యలూ చేపడుతోందని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. సూర్య కుమారి అన్నారు. లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 16 రోజుల ప్రచారంలో భాగంగా హెల్ప్ సంస్థ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన "ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు మరియు బాలికల భద్రత మరియు రక్షణ పై రెండు రోజుల రాష్ట్ర స్థాయి కార్య శాల" కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలు, కార్యకర్తలు అంకిత భావంతో తమ విధులను నిర్వర్తిస్తూ ప్రశంసనీయమైన వారి సేవల ద్వారా మహిళలు బాలలకు ఆహార భద్రత కల్పించడంలో భారతదేశం మొత్తంలో అత్యుత్తమ స్థానాన్ని పొందాయని మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అన్నారు. లైంగిక వేధింపులు, దోపిడీ మరియు అక్రమ రవాణాతో పాటు లింగ ఆధారిత హింసతో సహా వివిధ రకాల హింసలకు గురయ్యే ప్రమాదంలో ఉన్న మహిళలు మరియు బాలికలను గుర్తించడ%శీ%, వారి భద్రత మరియు రక్షణ అంశాలకు సంబంధించి కూడా వారి అత్యుత్తమ సేవలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అట్టడుగు స్థాయి నుండి పై వరకూ డిపార్ట్‌మెంట్‌లోని ప్రతి ఒక్కరూ సంబంధిత అంశాలపై తగినంత జ్ఞానం కలిగి ఉండాలని, మరియు వారి సమగ్ర అభివృద్ధికి, రక్షణకు భాద్యులైన ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పనిచేస్తూ వారి మానసిక-సామాజిక, ఆర్థిక మరియు ఆరోగ్య అవసరాలను తీర్చడంలో, వారికి అవసరమైన సేవలు అందించడంలో వారి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలన్నారు. అక్రమ దత్తతలను నిరోధించడంలో దత్తత ఏజెన్సీల కీలక బాధ్యతను నిర్ధారిస్తూనే, వదిలివేయబడ్డ బాలలకు ఫోస్టర్ కేర్ ద్వారా పెంపుడు, సంరక్షణ సహాయాన్ని డిపార్ట్‌మెంట్ యొక్క ప్రాధాన్యమైన చర్యగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. మానవ అక్రమ రవాణా నుండి రక్షించబడిన వారు ప్రాథమిక అవసరాలు మరియు కౌన్సెలింగ్ మరియు నైపుణ్య శిక్షణల కోసం షెల్టర్ హోమ్‌లలో కొంత కాలం గడిపిన తర్వాత, కమ్యూనిటీ ఆధారిత పునరావాసం ద్వారా అవసరమైన రాష్ట్ర సహాయ సేవలతో మెరుగైన సేవలను అందిస్తే వారికి సరైన పునరావాస సేవలు అందించవచ్చని అభిప్రాయపడ్డారు. వివిధ రకాల హింసలకు గురైన భాదిత మహిళలు, బాలలకు సమర్ధవంతమైన సేవలను అందించడంలో ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర సంస్థల మధ్య సమన్వయాన్ని నిర్మించడం మరియు బలోపేతం చేయడం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. కార్య శాలకు అధ్యక్షత వహించిన మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ %-% స్కీమ్‌లు, శ్రీమతి వై. శైలజ మాట్లాడుతూ భాదిత మహిళలు, బాలల పునరావాసం కోసం శాఖ అధ్వర్యంలో నడుపుతున్న సంబంధిత ప్రభుత్వ షెల్టర్ హోమ్‌ల ద్వారా తక్షణ ప్రతిస్పందనను, అవసరమైన చర్యలను ప్రారంభించాలన్నారు. మానవ అక్రమ రవాణా భాదితులకు సంబంధిత చట్టాలను అనుసరించి సామాజిక దృక్పథంలో తగిన సేవలను విస్తరించాలని ఆమె శక్తి సదన్ గృహాల సిబ్బందికి సూచించారు. బాధితులు బలహీనమైన నేపథ్యాల నుండి వచ్చినందున వారి బాధలను ఎదుర్కొనేందుకు తగిన సహాయ సహకారాలను అందిస్తూనే వారి సామాజిక-ఆర్థిక సాధికారత దిశగా చర్యలు చేపట్టడం తో బాటు వారి కేసుల స్థితిని పర్యవేక్షించడానికి జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థల కార్యాలయాల నుండి సంబంధిత నోడల్ అధికారులు మరియు ఇ.ఓ. లు భాధ్యత తీసుకోవాలన్నారు. హెల్ప్ సంస్థ సెక్రెటరీ రామ్ మోహన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా మరియు లైంగిక వేధింపులు %ఓ% దోపిడీ మరియు ఇతర రకాల హింసలను అరికట్టడానికి మానవ అక్రమ రవాణా నిరోధక చట్టం, 1956. పోక్సో చట్టం, 2012 మరియు గృహ హింస (నిరోధక)చట్టం, 2005. వంటి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. కానీ, ఏ చట్టంలోనూ పునరావాసం కోసం నిర్దిష్టమైన మరియు స్పష్టమైన నిబంధనలు లేవు భారత దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మానవ అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడీ భాదిత మహిళల పునరావాసం కోసం జీ.ఓ.ఎం.ఎస్. 1, 2003 మరియు వారి తక్షణ సహాయం కోసం జీ.ఓ ఎం.ఎస్ 28 ని రూ. 20,000 లతో ప్రవేశ పెట్టిందని అని ఆయన విశదీకరించారు. దురదృష్టవశాత్తు, రాష్ట్ర విభజన తర్వాత 2014 నుండి ఈ జీ.ఓ. లు నిష్క్రియంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిటీ బేస్ట్ రిహాబిలిటేషన్ (సి.బి.ఆర్) మోడల్ ద్వారా ట్రాఫికింగ్ నుండి రక్షించబడిన భాదితుల పునరావాసం కోసం ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర సంస్థలు కలిసికట్టుగా ఉమ్మడి ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన అభ్యర్థించారు. ఈ కమ్యూనిటీ ఆధారిత పునరావాసంలో భాదిత మహిళల సామాజిక-ఆర్థిక సాధికారతకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు, వారికి వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడానికి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన ప్రాజెక్ట్ డైరెక్టర్లు సువర్ణ మరియు ఉమ తమ జిల్లాల నుండి మహిళలు మరియు బాలల రక్షణ మరియు సంక్షేమంలో ఉన్న సమస్యలు మరియు సవాళ్లను పరిష్కరించడం గురించి, దీనికిగాను ఇప్పటికే అమలులో ఉన్న రక్షణ యంత్రాంగాలు మరియు వ్యవస్థలపై అవగాహన కల్పించడం గురించి వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో వివిధ స్థాయిల లో పనిచేస్తున్న సిబ్బంది మహిళలు మరియు బాలలకు అత్యుత్తమ సేవలను అందించడంలో వారి సామర్థ్యాలను పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే శిక్షణలు మరియు వర్క్‌షాప్‌లను ఐ . ఈ.ఎస్. మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్య శాలలో రాష్ట్రం లోని 26 జిల్లాల నుంచి మహిళా శిశు సంక్షేమ శాఖ నోడల్ అధికారులు, ఈ.ఓ.లు, శక్తి సదన్‌ల, వన్‌స్టాప్ సెంటర్‌ల నిర్వహణాధికారులు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లు, స్వచ్ఛంద సంస్థలు, హెల్ప్ సిబ్బంది మరియు విముక్తి కలెక్టివ్ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా డి ఎస్ సి 2024 - ఉచిత శిక్షణ

**విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** విజయవాడ మరియు ఇతర పరిసర ప్రాంతాల మైనారిటీ టెట్ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఎస్ జి టి మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లకు జరగబోవు డి ఎస్ సి 2024 పరీక్షకు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి సౌజన్యంతో ఫిక్సిటీ ఎడ్ ఎక్స్ వారు నాణ్యత గల ఉచిత శిక్షణ కార్యక్రమం ఈ నెల 20 వ తేదినుండి విజయవాడ బెంజ్ సర్కిల్ పరిసర ప్రాంతం నందు ప్రారంభించబోతున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ టీచర్స్ అవ్వగలరని ఫిక్సిటీ మానేజ్మెంట్ వారు తెలియపరచడం జరిగినది. కోచింగ్ 3 నెలల కాలవ్యవధి కలిగి మరియు ప్రతి రోజు 4 గంటల కోచింగ్ ఉత్తమ అధ్యాపకులచే అందించబడును. ఈ కోచింగ్ సమయం లో ఉచిత లెర్నింగ్ మెటీరియల్స్ కూడా అందజేయబడును. మరిన్ని వివరములు మరియు అడ్మిషన్ కొరకు 7207107334 నెంబర్ కి కాల్ చేయగలరు .

# సివిల్స్ పరీక్షల అభ్యర్థులకు భోజనం సరఫరాకు ఈ నెల పదోతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

● జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా

**విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** గొల్లపూడిలోని బీసీ భవన్‌లో నిర్వహించే యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ పొందే అభ్యర్థులకు భోజనం సరఫరాకు ఆసక్తిగల మెస్, క్యాటరింగ్ సంస్థలు, వ్యక్తులు ఈ నెల పదో తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ntr.ap.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని, ధ్రువపత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారితో అసిస్టేషన్ చేయించి, దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి, డోర్ నెం. 74-2-1/5, అశోకనగర్, పందరిపురం, రోడ్డు నెం. 8, విజయవాడ-520007లో స్వయంగా సమర్పించాలని సూచించారు.

# యండపల్లి మినీ గోకులం నిర్మాణాన్ని సందర్శించిన ఉమ్మడి పార్టీ నాయకులు



**కృత్తివెన్ను,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం యండపల్లి గ్రామపంచాయతీ గాంధీనగరం మరియు యండపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పాడి రైతుల సంక్షేమం కోసం అందించిన మినీ గోకులం నిర్మాణం దిగ్విజయంగా పూర్తయింది. రైతులు కన్నా ఆంజనేయులు, పిన్నెంటి సీతారామయ్య, పేటేటి లోకేష్ మినీ గోకులాలను తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, బిజెపి నాయకులు దాసరి వెంకట శ్రీనివాస్, టిడిపి నాయకులు బత్తుల పూర్ణ పిన్నింటి గంగరాజు జన్యావుల వెంకన్న, కొప్పర్తి శ్రీరామ్మూర్తి, పిన్నెంటి గాంధీ, స్థానికులు జన్యావుల పాము చంద్రాల రామకృష్ణ ధర్మారావు కృష్ణారావు చినవెంకటేశ్వరరావు శ్రీను పి జె.శ్రీను.ఎమ్ వెంకటేశ్వరరావు తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా సదరు రైతులు తమకు ఇంత మంచి మేలు చేసినటువంటి మంచి కూటమి ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఎంపీ బాలసౌరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి నాయకులు నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఇటువంటి సంఘటనలు రుజువు చేస్తున్నాయని అక్కడకు విచ్చేసిన ప్రజలు హర్షధ్వానాలు తెలిపారు. 1,85,000 ఒక్కొక్క మినీ గోకులానికి ప్రభుత్వం నుండి 90 శాతం సబ్సిడీపై అందించడం రైతులపై కూటమి ప్రభుత్వానికి ఉన్నటువంటి మంచి అభిప్రాయాన్ని తెలియజేస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కంచికచర్ల,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** కంచికచర్ల పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డు లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువ ఉండి,చెత్తాచెదారం లేని నాణ్యతగల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోవద్దని పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు రూ.7,521 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలకు ఆర్య వైశ్య సంఘం ఆహ్వానం





**వీధులపాడు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలం లో నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు వెంకటరాజారావు ఆదేశానుసారం ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 20 మండలాల అధ్యక్షుల ఎన్నిక జరగనుంది. దానిలో భాగంగా ఈ నెల 8వ తారీఖున వీరులపాడు మండలం నూతన ఆర్య వైశ్యా సంఘం అధ్యక్ష మరి యు కార్యవర్గం ప్రమాణస్వీకారం జుజ్జూరు గ్రామం లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రామ తాతయ్య మరియు నంది గామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లు హాజరు కావలసిందిగా వీరులపాడు మండల ఆర్య వైశ్య సంఘం పెద్దలు ఆహ్వాన పత్రికను అందజేశారు. నందిగామలోని తంగిరాల సౌమ్య ఆఫీసులో ఆహ్వాన పత్రిక అందజేశారు మరియు నందిగామలో రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఏచూరి రాము ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య హక్కుల కమిటీ చైర్మన్ పారేపల్లి సాయిని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. జగ్గయ్యపేటలోని ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య మహిళ సంఘ అధ్యక్షురాలు మోటమర్రి లక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం కోశాధికారి కొత్త మాసము రామారావు, అన్నపూర్ణ సేవ సమితి అధ్యక్షులు మహంకాళి ప్రకాష్, మరియు పలువురు ఆర్య వైశ్య ప్రముఖులు ఆహ్వాన పత్రికలు అందజేసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల తక్షణ మాజీ అధ్యక్షుడు పమిడిమర్రి పెద్ద జగన్, పబ్బతి రామకృష్ణ, పమిడి మర్రి సీతారామయ్య, పమిడిమర్రి రామకృష్ణ'పబ్బతి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయం జరిగిన డీసీఎం డ్రైవర్ కార్మికునికి న్యాయం

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** మేడ్చల్ మండలంలోని బిగ్ బాస్కెట్ కండ్లకోయ ఏరియాలో "డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా బాబా ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... డీసీఎం ఓనర్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ బాబా ఖాన్ ని తీసివేయడం జరిగింది... డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి, డ్రైవర్ కి అక్టోబర్ నెల, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి అక్టోబర్ ఒక నెల వేతనం 22,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ ఎం.డి బాబా ఖాన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెలిమినేటి సురేష్



**వలిగొండ:డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**మండల కేంద్రంలో అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ గత రెండు నెలల కింద తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఎన్నిక కావడం జరిగింది.తనకు ఓటు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్లో కీలకపాత్ర ను పోషించి వెలిమినేటి సురేష్ తనదైన ముద్రను గత పది సంవత్సరాలుగా కష్టపడి పార్టీకి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడానికి,అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ మరియు కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలు మరియు IYC ఇచ్చిన కార్యక్రమాలు,ప్రతి ఒక్క కార్యక్రమం చేస్తూ రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు గాని పార్లమెంట్ ఇన్చార్జులు గా పనిచేసి తన బాధ్యత నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో 40 సంవత్సరాలుగా ఎగురని కాంగ్రెస్ పార్టీ జెండాను యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో జెండా ఎగురవేసి గెలుపులో తను కీలక పాత్ర పోషించి భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా మండల స్థాయి నుండి అంచెలు అంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడవసారి ఎన్నిక కావడం,తనకు సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు..

# ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా బస్సుల సంఖ్య పెంచాలి

- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి**

**తొర్రూర్ డిసెంబర్ 5 (వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన రద్దీ రూట్స్ లో బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిఅన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తోరూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాలకు అనుమతినిచ్చి మరోవైపు 3000 బస్సులను రద్దు చేయడం సరికాదని అన్నారు. రద్దీరుట్లలో ప్రయాణికులు అనేక కష్టాలు పడుతున్నారని వారి బాధలను ప్రభుత్వం పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన కొత్త బస్సులను ఆ రూట్లలో వేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ ధర్నా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 9న బస్సు భవన్ ముందు ధర్నా పెద్ద ఎత్తున చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాల నుండి చదువుల కోసం విద్యార్థులకు వివిధ పనుల కోసం వస్తున్న ప్రజలకు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సౌకర్యార్థం అదనపు బస్సులు పెంచకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు జక్కుల యాకయ్య చింతా నవీన్ తో పాటు టియుసిఐ నాయకులు మురళి మల్లేశం ప్రయాణికులు వీరేష్ రాము రవీందర్ లక్ష్మి వీరమ్మ యాదమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.




# "తెలంగాణ రైజింగ్ నెంబర్1" సాకారం చేస్తున్నాం!!

- ఏడాది ప్రజాపాలనలో వందల కోట్ల నిధులతో అభివృద్ధి
- సంక్షేమం, అభివృద్ధితో పాలన సాగిస్తున్న సీఎం రేవంత్
- 7లక్షల 50 వేల కోట్ల అప్పు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించిన సీఎంకి కృతజ్ఞతలు
- సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో "తెలంగాణ రైజింగ్ నెంబర్1" సాకారం చేస్తున్నాం అని హర్షం వ్యక్తం చేశారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడారు. బుధవారం సీఎం సభ విజయవంతమైన నేపథ్యంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలుపుతూ.... ఏడాది పాలనలో రామగుండంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇతర అంశాలను క్లుప్తంగా వివరించారు ఎమ్మెల్యే. సుమారు 248 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సభలో జనం సాక్షిగా నియోజకవర్గంలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టడానికి 60 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధితో పాలన సాగిస్తున్న సీఎం రేవంత్ తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ కావడం కోసం విశిష్ట కృషి చేస్తున్నారన్నారు. లక్ష్మీ నగర్ ప్రాంతంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 16 కోట్ల రూపాయలతో కమర్షియల్ కాంప్లెక్స్ చేపట్టనున్నట్లు తెలిపారు. డెంటల్ కళాశాల మంజూరు కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. 32 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన మనసున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రత్తిపాక రిజర్వాయర్, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సాకారం చేస్తామన్నారు. 7లక్షల 50 వేల కోట్ల అప్పు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా తీర్పుతో అధికారం దూరమైన తర్వాత అసత్య ఆరోపణలు చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. ప్రజలు మెచ్చే పాలన అందిస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధిలో దూసుకు వెళ్లే ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంకు మాత్రమే సొంతం అని అన్నారు. మీడియా సమావేశంలో రామగుండం మేయర్, కార్పోరేటర్లు మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, కొలిపాక సుజాత, ఎండి ముస్తఫా, నాయకులు దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, పాతిపెల్లి ఎల్లయ్య, బొమ్మక రాజేష్, తిరుపతి, సన్నీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తా

- తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జి వెన్నెల గద్దర్
- పదేండ్ల పరిపాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులను మోసం చేసింది - దరువు అంజన్న
- కాంగ్రెస్ ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని భావిస్తున్నాం- అనుమోజు వెంకన్న
- గద్దర్ వారసత్వానికి పదవి దక్కడం హర్షనియం- కిరణ్








**హైదరాబాద్ డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న కూతురు వెన్నెలకు తెలంగాణ సాంస్కృతి సారథి చైర్మన్గా నియమించడం హర్షించదగ్గ విషయమని కళాకారులు కొనియాడారు, రవీంద్ర భారతి వేదికగా చైర్మన్ వెన్నెలక్కను తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులేనని కానీ తెలంగాణ సాధించిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో కళాకారులను మోసం చేస్తూనే వచ్చిందని, 2015లో దగాపడ్డ కళాకారులు ఉద్యమాలు చేపడితే టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అప్రజాస్వామ్యంగా సభలు పెట్టకుండా అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని భావోద్వేగంతో అన్నారు,దొర పరిపాలనను అంతం చేయడమే ధ్యేయంగా కళాకారులు పల్లె పల్లె తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో ప్రధాన పాత్ర పోషించారని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కడానికి ఎంతో దోహదం చేశారని కళాకారులను అభినందించారు, తెలంగాణ సంస్కృతిక సారథిలో ఉద్యోగం చేస్తున్నటువంటి 550 మంది కళాకారులలో 200 మంది ఫేక్ కళాకారులు డబ్బింగ్ కళాకారులు వున్నారని వారిని దుయ్యబట్టారు, గతంలో చైర్మన్గా వ్యవహరించిన వారు కళాకారులపై కక్ష సాధింపు చర్యగా ఒక జిల్లా కళాకారులను వేరే జిల్లాలో పని చేయిస్తూ వారిని చిత్రహింసలకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంతన్న ప్రజా ప్రభుత్వం తప్పక కళాకారులకు న్యాయం చేస్తుందని ఉద్యోగాలు వచ్చేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు అనుమోజు వెంకన్న మాట్లాడుతూ...పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకు నష్టాలను ఎదుర్కొని ఉద్యమాన్ని నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి సైతం తమకు ఉద్యోగాలు ఇస్తానని గతంలో చెప్పారని ఆయన తెలియజేశారు, సభకు అధ్యక్షత వహించిన నకరికంటి కిరణ్ మాట్లాడుతూ...పాటే ప్రాణంగా, పాటను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక వెలుగులు నింపుతుందని దానికి వెన్నెలమ్మ సారధిగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారులు ఆటపాటలతో రవీంద్ర భారతిని ఉర్రూతలుగించారు. తరువాత కళాకారులు అందరు కలిసి వెన్నెలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ...గద్దర్ వారసురాలిగా ప్రతి కళాకారునికి తాను తప్పక న్యాయం చేస్తానని అన్నారు, ప్రభుత్వంతో మాట్లాడి వారి సాధక బాధకాలు వివరించి తప్పక న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు,పాటని నమ్ముకుని బతుకుతున్న కళాకారుల కళ్ళల్లో బాధను చూస్తుంటే తనకు ఎంతో బాధను కలిగిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా సంస్కృతికి వన్నెతెచ్చేలా చేస్తానని ఆమె శపథం చేశారు.

# సీసీ కెమెరాలను సీక్రెట్ కెమెరాలంటు ఎలా రాస్తారు ?

### ప్రైవేటు స్కూల్ టీచర్ కన్నీటి పర్యంతం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, ప్రభుత్వ కొలువులు రాని నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల్లో తమ జీవన భృతి కోసం, గౌరవ ప్రదమైన టీచరు వృత్తిని నిర్వహించుకుంటున్నామని, గత 10ఏళ్ళుగా తాను పనిచేస్తున్న పాఠశాల బిల్డింగ్ బ్లాక్స్ పబ్లిక్ స్కూల్ పై ఓ పత్రికలో వచ్చిన వార్త ఎంతో వేదనకు గురి చేసిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఇందిర మాట్లాడుతు గత పది సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తున్నానని తనకు అన్నం పెట్టిన పాఠశాలపై ఓ పత్రిక చెడు ప్రచారం చేస్తూ తప్పుడు వార్తలు రాయటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మేనేజ్మెంట్, ఉద్యోగస్తులం అందరూ ఒక కుటుంబ సభ్యులుగా ఉంటామని, సమస్య వస్తే మేనేజ్మెంట్ పరిష్కరిస్తారు తప్ప తమను ఇబ్బందుల పాలు ఏనాడు చేయలేదని తెలిపారు. ఇబ్బందులు పడ్డ వాళ్ళు ఉంటే ఉద్యోగం మానేసి బయటికి వెళ్లిపోయిన తర్వాత అయినా ఫిర్యాదు చేసే వాళ్ళు కదా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం వల్ల మా కుటుంబ సభ్యులు మనోభావాలు దెబ్బతింటున్నాయని,ఇలాంటి స్కూలు అని తప్పుడు ప్రచారం చేస్తే మా ఉద్యోగాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని, తప్పుడు ప్రచారం చేయొద్దని దండం పెట్టి చెబుతున్నామని, పాఠశాలలో ఎలాంటి సీక్రెట్ కెమెరాలు లేవని డ్రెస్సింగ్ రూమ్ అసలే లేదని, క్లాస్ రూమ్ లో విద్యార్థుల బోధనను పరిశీలించడానికి మాత్రమే సీసీ కెమెరాలు ఉన్నాయని, మేము పాఠశాలకు రెడీ అయి వస్తాము తప్ప పాఠశాలకు వచ్చి రెడీ కావడం ఉండదని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రూంలో మాత్రమే అటాచ్డ్ బాత్రూమ్ ఉంటుంది ఆ గదిలోకి తాము ఎవరూ వెళ్ళమని, థర్డ్ ఫ్లోర్ లో టాయిలెట్ ఫెసిలిటీ, వాష్ రూమ్స్ ఉంటాయని, కానీ అక్కడ ఎటువంటి సీసీ కెమెరాలు ఉండవని, అసలు వాటిని కూడా మేము ఉపయోగించుకోమని తెలిపారు. మా మేనేజ్మెంట్ అలాంటి వారు కాదని తెలిపారు.భవిష్యత్తులో మా పాఠశాల గురించి తప్పుడుగా వార్తలు రాయొద్దని ఆవేదన పూరితంగా హితవు పలికారు.

## వార్తా ప్రభ

## హైదరాబాద్

# జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మారమోని శ్రీశైలం యాదవ్.



**హైదరాబాద్ డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓబీసీ ఉపాధ్యక్షుడిగా మారమోని శ్రీశైలం యాదవ్ గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసి తనకు సహకరించిన పార్టీ కార్యకర్తలు, యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని పేర్కొన్నారు. అలాగే, నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థులకు వీలైనంత మేరకు ఆర్థిక సాయం అందించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఈ పదవి ద్వారా వచ్చిన అవకాశంతో యువత, నియోజకవర్గ ప్రజల బాగు కోసం పనిచేసేలా ముందుకెళ్తానని వివరించారు.

# తెలంగాణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తేజస్వి!!

- ఎన్నికలలో బంపర్ మెజారిటీతో విజయం
- పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న మహిళ కార్పొరేటరుకు అధిష్టానం ఆశీస్సులు
- మరింత హార్డ్ వర్క్ చేయాలని సూచించి సన్మానించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తేజస్వి ఎన్నికైన నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆశీస్సులు తీసుకున్నారు 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న మహిళ కార్పొరేటరుకు కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులతో బంపర్ మెజారిటీతో ఎన్నికలలో విజయం సాధించడం పట్ల రామగుండం ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మరింత హార్డ్ వర్క్ చేయాలని సూచించి సన్మానించినారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఎన్నిక కావడం పట్ల జనరల్ సెక్రెటరీ తేజస్వి సంతోషం వ్యక్తం చేస్తూ, తన గెలుపు కోసం కృషి చేసిన, ఆశీస్సులు అందించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు, ఎమ్మెల్యేకు, యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అక్షయ వైభోగం నూతన రెస్టారెంట్ ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్ పల్లి,డిసెంబర్5 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో ఏర్పాటు చేసిన నూతన రెస్టారెంట్ అక్షయ వైభోగం రెస్టారెంట్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగ దారులకు శూచి శుభ్రత తో కూడిన నాణ్యమైన ఆహారం అందించి వారి మనలను పొందాలని, వ్యాపారాన్ని దినదినఅభివృద్ధి చెందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ కాలనీ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి, శ్రావణి రెడ్డి, కొమురయ్య సుంకర దరువు కుమార్,ఆదినారాయణ, డివి.రమణ,నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**కామారెడ్డి,డిసెంబర్ 05.(వార్తాప్రభ):**కామారెడ్డి జిల్లాపిట్లం మండలానికి చెందిన పలువురు పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని( సీఎంఆర్ఎఫ్ చెక్కులు) గురువారం పిట్లం మండలం కేంద్రంలోని మార్కెట్ యార్డులో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పంపిణీ చేశారు.అలాగే బిచ్కుంద మండల కేంద్రంలోని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మరియు వారి సతీమణి తోట అర్చన.

# ఎడిటోరియల్

## జగన్ కి నో చాన్స్ అంటున్న బాబు

ఏపీలో వైసీపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ చాన్స్ ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారు. ఆయన గతాన్ని నుంచి అనేక పాఠాలను నేర్చుకుంటున్నారు. అందుకే ఎక్కడా తప్పులు జరగకుండా చూసుకుంటున్నారు. 2014 నుంచి 2019 మధ్యలో బాబు కొన్ని హామీలను అమలు చేయలేక పోయి ఉండవచ్చు.కానీ ఈసారి మాత్రం కచ్చితంగా అన్ని హామీలను కాస్తా ముందూ వెనకా అయినా నెరవేర్చాలని గట్టి పట్టుదలలో ఉన్నారని అంటున్నారు. వైసీపీకి ఏ విధంగానూ పొలిటికల్ అడ్వాంటేజ్ కలగకుండా చూడాలన్నదే బాబు పంతం అని అంటున్నారు.ఇక వైసీపీ విషయం చూస్తే సంక్షేమ పథలాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయలేదని అదే చివరికి వారికి వ్యతిరేకంగా తమకు అనుకూలంగా మారుతుందని లెక్క వేసుకుంటోంది. జగన్ తరచూ పార్టీ సమావేశాలలో సూపర్ సిక్సూ లేదు సెవెనూ లేదని సెటైర్లు వేస్తూంటారు.ఇక అభివృద్ధి విషయం తీసుకుంటే టీడీపీయే అక్కడ చాంపియన్. ఆ విషయంలో టీడీపీతో వైసీపీ ఏ విధంగానూ పోటీ పడే సీన్ ఉండదని అంటున్నారు. ఉమ్మడి ఏపీలో కానీ విభజన ఏపీలో కానీ బాబు చేసిన అభివృద్ధి కనిపిస్తుంది. దాంతో పాటు బాబు ట్రాక్ రికార్డు చూసినా అభివృద్ధికి పెద్ద పీట వేస్తారు అని అంతా అంటారు.ఈ నేపథ్యంలో బాబు సంక్షేమానికి పదును పెడితే చాలు వైసీపీకి జగన్ కి మళ్లీ నో చాన్స్ అని అంటున్నారు. వైసీపీ సూపర్ సిక్స్ హామీలలో అపుడే రెండు నేరవేర్చింది. పెన్షన్ల పెంపు చేసారు. అది కూటమి అధికారంలోకి వచ్చి మొదటి నెల నుంచే ఇస్తున్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నది కూడా దీపావళి నుంచి స్టార్ట్ చేశారు.ఇక మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని సంక్రాంతి నుంచి అమలు చేయాలని కూటమి ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉందని అంటున్నారు. దానికి సంబంధించి జనవరి మొదట్లోనే బాబు ఒక కీలక ప్రకటన చేస్తారు అని అంటున్నారు. ఉచిత బస్సు సంక్రాంతికి అంటే మహిళా లోకానికి అది అసలైన గిఫ్ట్ గా ఉంటుందని అంటున్నారు.అదే విధంగా చూస్తే రైతులకు పెట్టుబడి సాయం అన్నదాతా సుఖీభవ పేరుతో అమలు చేయాలని కూటమి నిర్ణయించింది. దానికి సంబంధించి ఎంత ఖర్చు అవుతుంది అన్నది మధింపు చేసే పనిలో ప్రస్తుతం ప్రభుత్వం ఉంది. ఆ లెక్కలు తేలాక దాని మీద కూడా కీలకమైన ప్రకటన ఉంటుందని అంటున్నారు. ఇది కూడా సంక్రాంతి కానుకగా రైతన్నలకు ఇస్తారని అంటున్నారు.మరో వైపు తల్లికి వందనం పేరుతో ప్రతీ విద్యార్థికి ఇచ్చే పదిహేను వేల రూపాయలను కూడా విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే ఇవ్వాలన్న పట్టుదలతో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. మొత్తానికి చూస్తే సూపర్ సిక్స్ హమీలు అన్నీ కూడా వరసబెట్టి అమలు చేయాలని బాబు అయితే కంకణం కట్టుకున్నారని అంటున్నారు.వాటిని కనుక అమలు చేస్తే వైసీపీకి ఏ ఒక్క ఆయుధమూ ఉండదని కూడా అంటున్నారు. అపుడు ఆ పార్టీ జనంలోకి వెళ్ళినా మద్దతు అయితే దక్కే సూచనలు ఉండవని కూడా భావిస్తున్నారు. ఇలా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ఎన్ని కష్టాలు ఎదురైఅనా కూటమి బండిని నడిపించడం ద్వారా వరస విజయాలను అందుకోవాలని బాబు మాస్టర్ ప్లాన్ తో ఉన్నారు. సో కూటమి సూపర్ సిక్స్ తో వైసీపీ క్లీన్ బౌల్డ్ అవుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

## కిల్లారి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి డిసెంబర్ 5 వార్తా ప్రభ ప్రతినిధి** కిల్లారి రామకృష్ణ శ్రీమతి రాజశేష శ్రీదేవి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి రాజహర్షిత, విజయనగరం జిల్లా గరివిడి మండలం దేవాడ గ్రామ వాస్తవ్యులు మహారాజశ్రీ (లేట్) జమ్ము పైడి నాయుడు, పద్మావతి దంపతుల ఏకైక కుమారుడు చిరంజీవి మణికంఠ శ్రీనివాస్ కుమార్ ల వివాహ వేడుకలు విజయవాడలోని బందరు రోడ్డులో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో కీర్తి ఫైనాన్స్ అధినేత ఏలూరి విజయ చంద్రబాబు కుటుంబ సభ్యులు, ఫైనాన్స్ తిరివీధి హరికృష్ణ, సంధి రెడ్డి బాబి, మరియురాజ్ కుమార్, శ్రీను, ప్రియాంక, సంపూర్ణ మేడం, లక్ష్మి, షరీఫ్, ఆజాద్, చిరంజీవి విమల్, నవీన్, డ్రైవర్ మస్తాన్, జాజం హరికృష్ణ, కీర్తి ఫైనాన్స్ సహచర మిత్రులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలలో ఆశీర్వదించారు.

## మల్లవల్లి అబ్రహం జ్ఞాపకార్థం ప్రేమవిందు



**రెడ్డిగూడెం డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి):** మల్లవల్లి గ్రామానికి చెందిన మల్లవల్లి అబ్రహం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ప్రత్తిపాటి పాల్ ఇమ్మానుయేలు – సుష్మా షారోను దంపతుల చే రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సంస్థ కార్యాలయంలో ప్రేమవిందు నిర్వహించారు. వారికి సంస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల, కార్యదర్శి సిహెచ్ హన్న, గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు,పాల్ మైఖేల్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగులు

- స్వచ్ఛత కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో డ్రోన్ సర్వేలన్స్ అవసరం
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛత వైపు సాంకేతిక అడుగులు వేస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో డ్రోన్ సర్వేలన్స్ అవసరంఅని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో స్వచ్ఛ విజయవాడ కొరకు సాంకేతిక నిపుణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ మాట్లాడుతూ స్వచ్ఛతకు సాంకేతికత ఎంతో అవసరమని అందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ ని వాడుతూ పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పని చేయాలని అని అన్నారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యర్థ నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు డ్రోన్ల నిర్వహణను సమన్వయం పరుస్తూ డ్రోన్ సర్వేలెన్సు ద్వారా ప్రస్తుతం ఉన్న సమస్యలను ఎలా తీర్చవచ్చు ఎలా తీర్చగలము లాంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న వ్యర్థ నిర్వహణలో ఉన్న పలు సమస్యలను వివరించారు. దోమలు పెరగకుండా ఉండేందుకు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించేందుకు, కుక్కలు, ఆవుల వివరాలు సేకరించేందుకు మరియు ఇతర అంశాలపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు డ్రోన్ సర్వే లైన్స్ పని చెయ్యాలి అని అన్నారు. ఈ సమావేశంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ యం సి 1 భాగ్యలక్ష్మి,యం సి 2 దశరథ్ రామి రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్ర, విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ వెహికల్స్ ఎస్ పాదం, బయాలజిస్ట్ సూర్య కుమార్, డ్రోన్ టీం సభ్యులు, నియో స్కై నిపుణులు శరత్చంద్ర, హను, పాల్గొన్నారు.

# క్రీడా రంగాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

- ప్రతిభ గల పేద క్రీడాకారులకు చేయూతనందించాలి
- ఆర్చరీకి చిరునామాగా విజయవాడను మార్చిన చెరుకూరి సత్యనారాయణ అభినందనీయులు
- 31వ ఏపీ ఇండియన్ రౌండ్ సీనియర్ ఆర్చరీ పోటీల ప్రారంభోత్సవంలో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్రీడా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. నగరంలోని శాతవాహన కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 31వ ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ ఇండియన్ రౌండ్ పోటీలను జి.కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించారని గుర్తు చేశారు. అయితే పతకాలు సాధించిన తర్వాత ప్రోత్సాహకాలు అవసరమే గానీ, ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఆర్థిక స్థోమత లేక తెరమరుగు కాకుండా వారికి సాయం అందించి, దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదిగే విధంగా ముందుగానే గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్చరీకి కేరాఫ్ అడ్రస్ గా విజయవాడ ను నిలిపిన చెరుకూరి సత్యనారాయణ అభినందనీయులని ప్రశంసిచారు. దేశానికి అనేక మెడల్స్ సాధించిన క్రీడాకారులను తయారు చేయడంలో చెరుకూరి సత్యనారాయణ కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించే అవకాశం తనకు కల్పించిన నిర్వాహకులకు జి.కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరువారి తోటలోని లాడ్జీలలో ఎడతెరిపి లేకుండా

# " చిలుక " కొట్టుడు విన్యాసాలు...

- మొబైల్ చాటింగ్ పరిచయాలతో నూతనోత్సాహంగా ఆరాటపడుతూ సెక్స్ మెట్లెక్కుతున్న ది స్టూడెంట్సే...
- వెటకార జంటలను చూసి వీళ్ళకి పోయేకాలం దాపరించిందంటూ ఛీ కొడుతున్న చుట్టుపక్కల నివాసితులు...
- విధులు నిర్వాహణలో మందకోడిగా కొనసాగుతున్న కొత్తపేట పోలీసులు...

**గుంటూరు నవంబర్ 5 ( వార్తాప్రభ ప్రతినిధి ) :–** చదువిన వారికి అనుకున్న ర్యాంకు వస్తే అంతులేని ఆనందం... రేయింబవళ్ళు రెక్కలు ముక్కలైయేటట్లు ఎట్టిచాకిరికి తగ్గట్టుగా పంట దిగుబడి అధికంగా వస్తే సేద్యకారుని మోములో పట్టరాని సంతోషాన్ని వెలిబుచ్చినట్లుగానే.... కామకోర్కెలను యమరంజుగా మనస్సుకింపుగా మోజు తీర్చుకోవాలంటే గుంటూరువారి తోటలోని లాడ్జీలే చరణ్యం.... వివరాల్లోకి వెళ్ళితే ఈస్ట్ లా అండ్ ఆర్డర్ సబ్ డివిజన్ పరిధిలోని కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంటూరువారి తోటలో అత్యాధునికమైన మౌళిక సదుపాయాలతో కూడిన లాడ్జీలు అధిక మోతాదులో ఉండటం వల్ల " శృంగార అనంత అభిరుచులకు " అలవాటు పడ్డవారు సంపూర్ణంగా సంభోగ క్రియను అనుభవించటానికి ఎలాంటి భయాంధోళనకు తావులేకుండా అనువైన కొన్ని భోగలాడ్జీలు పెక్కుగా కొలువై ఉండుటచేత అటు స్టూడెంట్స్ కి ఇటు కామవాంఛల పురుషులతో పాటు సుందరీమణులు వెరసి శృంగార ప్రియులు ఆడిందే ఆటగా , పాడిందే పాటగా హద్దు ఆపు లేకుండా కొనసాగుతున్న వ్యభిచారం. శృంగార సౌఖ్యాన్ని గ్రామీణులు గానీ పట్టణ వాసులు గాని ప్రయాణాలు వంకతో బస్టాండ్ లో సేదతీరి కాలక్షేపం నడుమ బేరసారాలతో రాయబారాలు కుదుర్చుకుని కామకోర్కెల వ్యామోహ పరులతో పాటుగా ఆయా విద్యనభ్యసించే స్టూడెంట్స్ వారి వారి కళాశాలకు చదువుకోసం వెళ్ళుతున్నట్లుగా తల్లిదండ్రులకు కూసింత అనుమానం రాకుండా చక్కగా నమ్మబలికి ఇంటి నుండి బయల్దేరి గుంటూరు నగరంలోని ఏ.పి.యస్. ఆర్.టి.సి బస్టాండ్లలోనూ మరియు ఆవరణలోని బహు విశాలవంతమైన హోటల్స్ ఉండటం మూలంగా కొంత సేపు బాతాఖానీ వ్యవహారాన్ని కొనసాగించి మాటామాటా కలగలుపుతో అటు స్టూడెంట్స్ ఇటు వయస్సుతో నిమిత్తం లేకుండా సంభోగ జల్సాలకు అలవాటు పడ్డవారు పగలు రాత్రులు అంటూ తారతమ్యం లేకుండా సిగ్గువిడిచి నలుగురు చూస్తుండగానే చేతిలో చేయి వేసుకుని చెట్టా పట్టా లేసుకొంటూ ముసిముసి నవ్వులతో గుంటూరివారి తోటలో గల లాడ్జీలలోకి ఆవురావురుమంటూ వెళ్ళి నిర్భయంగా వారి వారి ఇతిహాస శృంగార రసభరిత ఆహ్లాదాన్ని అదిలించే నాథుడు లేరనే ఆనందంతో, వివస్త్ర అంతర్యుద్ధాన్ని మూడు పువ్వులు ఆరు కాయలన్న చందంగా హుషారుగా ఉబలాటపడుతూ విచ్చలవిడిగా యదేచ్ఛగానే హవ్వాన్ని కొనసాగించుకొంటున్నారు. అనునిత్యం రాద్ధాంతంగా కొనసాగుతున్న శృంగార రాసలీలల వ్యవహార సంగతిని పసిగట్టిన గుంటూరువారి తోటలోని లాడ్జీల నిర్వాహకులకు నిత్య కళ్యాణం పచ్చతోరణాన్ని తలపించే ధోరణిలో సంభోగ వ్యవహారస్తులు అనేకులు తరలి వస్తుండడంతో అదే అదునుగా భావించిన లాడ్జీల నిర్వాహకులు మితం లేకుండా అందినకాడికి అందినంత సొమ్మును కాలుమీద కాలేసుకుని దర్జాగా కైవసం చేసుకుంటున్నారని బజారున వినిపిస్తున్న మాట. నేటి ఈ వర్తమాన కాలమందు అధునాతనమైన టెక్నాలజీతో కూడిన మొబైల్స్ లలో సవాలక్ష యాప్ లు ఇమిడి ఉండటం వలన ఆయా శృంగారదృశ్య మాలికలను చిటికెలో ఈజీగా వీక్షించండి వల్ల అమితమైన కామకోర్కెలు కొనితెచ్చుకోవడం మూలంగా వ్యవస్థంతా అస్వస్థమౌతున్న సంగతి యావన్మందికి విధితమే కదా... గుంటూరువారి తోటలోని లాడ్జీలలో జరుగుతున్న సెక్స్ తతంగాల పట్ల సంబంధిత పోలీస్ స్టేషన్ అయిన కొత్తపేట పోలీసులు స్పందించి తాయిలాలు మత్తుకు దరిచేరకుండా విధులను ఉధృతం చేసి అడ్డగోలుగా కొనసాగుతున్న రసపట్టుకు కళ్ళెం వేసే దిశగా విధులను కఠినతరం చేయటంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించువారికి బాసటగా నిలుస్తున్న లాడ్జీ నిర్వాహకులకు తమదైన శైలిలో కౌన్సిలింగ్ నిర్వహించి ప్రజా సుఖజీవనమే పోలీస్ విధుల కర్తవ్యమట్లుగా తమ విధులను విధిగా నిర్వర్తించగలరని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో పోటీలతో ప్రతిభకు పదును




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి)** చదువుతో పాటు వివిధ రకాలైన పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభ మరింత పెరుగుతుందని కె.బి.ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. వైబ్రెన్స్ పేరుతో కళాశాల ప్రజ్ఞ విభాగం నిర్వహించనున్న పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం కాలేజీ కార్యాలయంలో జరిగింది. పోస్టర్ ఆవిష్కరించిన శ్రీనివాసు మాట్లాడుతూ శనివారం పోటీలు జరుగుతాయని, అదే రోజు సాయంత్రం జరిగే ముగింపు సభలో బహుమతులు అందజేస్తామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ వ్యాసరచన (ఇంగ్లిషు, తెలుగు), క్విజ్, వక్తృత్వం, వెస్ట్రన్ గ్రూప్ డ్యాన్స్, యాడ్ ఎక్స్ ప్రెస్, స్టాండప్ కామెడీ, ఫ్లాష్ మాబ్ అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. తగిన గుర్తింపు పత్రాలు సమర్పించి, డిగ్రీ చదివే విద్యార్థులందరూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ప్రజ్ఞ కన్వీనర్ బి.మోహన్ తేజ, కాలేజీ ట్రెజరర్ హరగోపాల్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మదనపల్లె డిసెంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి)** నిమ్మనపల్లి మండలం గార బురుజుకు చెందిన నారాయణ (50) అక్రమంగా నాటు సారా గ్రామస్తులకు అమ్ముతున్నాడని సమాచారం రావడంతో సోమవారం అతని ఇంటిలో సోదాలు చేసి నాటు సారా స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ తిప్పే స్వామి తెలిపారు. నారాయణ ఇంటిలో 15 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.



## చేజర్ల భవిత సెంటర్ నందు దివ్యాంగుల దినోత్సవం



**చేజర్ల డిసెంబరు 05 (వార్తాప్రభ)** మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చేజర్ల మెయిన్ లో గల భవిత సెంటర్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం గురువారం జరపడం జరిగింది.ఇందులో ముఖ్య అతిథిగా అధ్యక్షులు ఎంఈఓ డి.సి మస్తానయ్య కాంప్లెక్స్ హెచ్ ఎం పి.హైమావతి జూనియర్ కాలేజీ లెక్చరర్లు విచ్చేసి కార్యక్రమం గురించి మాట్లాడడం జరిగింది.ముఖ్యంగా ఈ సమావేశంలో ఎంఈఓ డిసి మస్తానయ్య మాట్లాడుతూ భవిత సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఫిజియోథెరపీలు ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న అలవెన్సులు గురించి వివరించడం జరిగింది.పదవ తరగతిలో పిల్లలకు కల్పించే ఎగ్జామ్ రాయితీలు ఇవ్వడం గురించి జూనియర్ కాలేజీలో ఉన్న పిల్లలు కూడా రాయితీలు గురించి వివరించడం జరిగింది. దివ్యాంగుల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతులైన టువంటి వారికి బహుమతులు అందించడం జరిగింది.పై కార్యక్రమాలను దివ్యాంగుల పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు వచ్చి విజయవంతం చేయడం జరిగింది.పై కార్యక్రమాలన్నీ ఐటీఆర్టీ షేక్.మస్తాన్ వలి నిర్వహించడం జరిగింది. అనంతరం పిల్లలకు మరియు తల్లిదండ్రులకు భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగింది.

## నిరంతర అన్వేషణతో లక్ష్యసాధన.



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :– (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి క్షణానికీ మారుతున్న శాస్త్ర సాంకేతిక రంగాన్ని, అత్యాధునికంగా వస్తున్న ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిరంతం పరిశీలన, పరిశోధన, అన్వేషణ దృష్టితో చదువుకోవాలని, అప్పుడే ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందని కె.బి.ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో ఏలూరు సి.ఆర్.రెడ్డి కళాశాల విద్యార్థులు కెబిఎన్ కళాశాలను సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాలలోని అడ్వాన్స్ కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ లను సందర్శించారు. కంప్యూటర్ రంగంలో ఆధునిక అంశాలైన మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ తదితర అంశాలను అధ్యాపకులు వారికి వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కృష్ణవేణి మాట్లాడుతూ పుస్తక విజ్ఞానంతో పాటు నేర్చుకున్నవిషయాలను అనువర్తనం చేసే నేర్పును కూడా విద్యార్థులు పెంచుకోవాలని సూచించారు. కళాశాల ఇంగ్లిషు విభాగాధిపతి బి.మోహన్ తేజ, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు.

## మడపల్లిలో పొలంబడి కార్యక్రమం నిర్వహణ



**చేజర్ల డిసెంబరు 05 (వార్తాప్రభ)** మండలంలోని మడపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులను పాటించి మంచి దిగుబడులు పొందుటకు మెలుకులను వివరించారు.అలాగే పురుగు మందులు విచ్చలవిడిగా వాడుట వలన కలిగే అనర్థాలను వివరించారు.వరి నాట్లు వేసుకునేటప్పుడు కొసలు తుంచి నాటుకోవాలని తెలిపారు.దాని వలన ఆకు చివర పెట్టిన గుడ్లు తొలగిపోతాయన్నారు.అలాగే పురుగు మందులు ఎక్కువ పవరున్న మందులు ఆఖరి దశలో వాడాలని ముందుగా వేపనూనె వాడుకోవాలన్నారు.శత్రు పురుగులను తినే మిత్ర పురుగులు పొలంలో ఉంటాయని అవి సహజంగా శత్రు పురుగులను తిని పంటకు మేలు చేస్తాయన్నారు.ఆఖరి దుక్కిలో 20 కేజీలు జింకు సల్ఫేట్ వేసుకోవాలని తెలిపారు.జింకు లోపం ఉంటే ఎన్ని ఎరువులు వేసిన పంట ఎదగదని తెలిపారు.ఈ పొలంబడి కార్యక్రమం 14 వారాలు పాటు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఏఏ లు ఎ.మమత వి.హసన్ కుమార్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విజయ్ మర్చంట్ ట్రోఫీ మ్యాచ్‌లు

- మంగళగిరి, మూలపాడులో ఏర్పాట్లు పూర్తి
- ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్ బాబు వెల్లడి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):–** బీసీసీఐ దేశవాళీ టోర్నీ అయిన విజయ్ మర్చంట్ ట్రోఫీ గ్రూఫ్–డి క్రికెట్ మ్యాచ్‌లు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి మంగళగిరిలోని క్రికెట్ స్టేడియం, మూలపాడులోని డీవీఆర్, సీపీ గ్రౌండ్లలో మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ బాబు వెల్లడించారు. మూలపాడులో రెండు మ్యాచ్‌లు, మంగళగిరిలో ఒక మ్యాచ్ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతాయన్నారు.

# బడి పండుగతో విద్యార్థులకు జరిగే మేలేమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలి

## ● వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో డిసెంబర్ 7న నిర్వహించనున్న బడి పండుగతో ఒనగూరే ప్రయోజనమేమిటో తల్లిదండ్రులకు ప్రభుత్వం వివరించాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే తల్లిదండ్రుల నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయిందని... ఇప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మెగా సమావేశాలు ఎవరిని మోసం చేయటానికని సూటిగా ప్రశ్నించారు. నూతన విద్యా విధానం కోసం గత ప్రభుత్వం అక్షరాల రూ. 71 వేల కోట్లు ఖర్చు చేయగా.. ఈ ప్రభుత్వం ఇంతవరకు ఎంత కేటాయించిందో సమాధానం చెప్పాలన్నారు. నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ, టోఫెల్, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ, విద్యాకానుక రద్దుతో నాణ్యమైన విద్యను ఈ ప్రభుత్వం గండికొట్టిందని మండిపడ్డారు. గోరుముద్ద తినలేక విద్యార్థులు ధర్నాలు చేస్తూ ఆస్పత్రులకు చేరుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు. ఓవైపు పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. మరోవైపు తల్లిదండ్రులకు ఆటల పోటీలు, రంగోలీలు, సహపంక్తి భోజనాలంటూ ప్రభుత్వం బాధ్యతలేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రోగ్రెస్ రిపోర్టులనేవి ప్రతి పాఠశాలలోనూ ఉండేవే అని.. ఈ మెగా ఈవెంట్ తో విద్యార్థులకు కలిగే ప్రయోజనమేమిటో వివరించాలన్నారు. అదే గత ప్రభుత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విద్యపై ప్రజలలో నమ్మకాన్ని పెంచారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో.. పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. అమ్మఒడి, విద్యాకానుక కిట్లు, జగనన్న గోరుముద్ద, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు, పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారని మల్లాది విష్ణు చెప్పారు. ఒక్క సెంట్రల్లోనే ఏటా 30 వేల మందికి అమ్మఒడి., 15 వేల మంది చిన్నారులకు విద్యాకానుక కిట్లు., 2 వేల మంది 8వ తరగతి బాలబాలికలకు మంది ట్యాబ్లు అందజేసినట్లు వెల్లడించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం, లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు, ఫర్నీచర్, గ్రీన్ చాక్ బోర్డులు, పెయింటింగ్, ఇంగ్లీష్ ల్యాబ్, ప్రహరీ గోడలతో పాఠశాలలను అధునాతనంగా ముస్తాబు చేసుకున్నట్లు గుర్తుచేశారు. పుచ్చలపల్లి సుందరయ్య ప్రభుత్వ పాఠశాలలో రూ. 2.40 కోట్ల నిధులతో 20 అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టగా..ఎస్ టి వి ఆర్ ఎమ్ సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ. 3 కోట్ల నిధులతో 18 అదనపు తరగతి గదులు., మండూరు వెంకటరెడ్డి మున్సిపల్ హైస్కూల్ నందు రూ. 1.50 కోట్లతో 10 అదనపు తరగతి గదులను నిర్మించుకున్నట్లు చెప్పారు. ఏ కె టి పి ఎమ్ పాఠశాలలో రూ. 2.62 కోట్లు, ప్రశాంతి ప్రాథమిక పాఠశాలలో రూ. 30 లక్షల నిధులతో నాడు – నేడు పనులు చేపట్టడం జరిగిందన్నారు. మొత్తంగా రూ. 33.49 కోట్ల నిధులతో సెంట్రల్లోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో 168 అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ.. పదో తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో ఘనంగా సత్కరించుకోవడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రంలో విద్యను అభ్యసించే వారి శాతం గత ప్రభుత్వంలో గణనీయంగా పెరిగిందని చెప్పుకొచ్చారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు నానా అగచాట్లు పడుతున్నారని విమర్శించారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా ఆలోచన చేయాలని.. రద్దు చేసిన కార్యక్రమాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టులపై సర్కార్ దృష్టి

**విజయవాడ,డిసెంబర్ 5 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పునరావాసం, పరిహారం, భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల చేసింది. 2026నాటికి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను కూడా విడుదల చేయనున్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ, ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారని మంత్రి వివరించారు. 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని మంత్రి వివరించారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి చత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు కూడా అందిస్తామ న్నారు.రాయలసీమకు లైఫ్ లైన్ వంటి హంద్రీ-నీవా ప్రాజెక్టును గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదని ఆరోపించారు. హంద్రీ-నీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలుపెడతామన్నారు. డిసెంబర్-జనవరి నెలల్లో హంద్రీ-నీవా పనులు ప్రారంభిస్తారు.4 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించే బహుళార్థక ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కు రూ.73 కోట్ల పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. 3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో 3 సంవత్సరాలు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో చింతలపూడి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేశారన్నారు.ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లు పాలకులు మొద్దు నిద్రపోయారని, అవాస్తవాలు-అసత్యాలు వెల్లడించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి వాస్తవ పరిస్థితిని సమీక్షించారని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల సమయంలో రైతులను కూడా దగ్గరకు రానీయకుండా ప్రాజెక్టును అంకితం చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేశారన్నారు. 2026 జూన్ కల్లా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్దపీట వేసేలా.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇటీవల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు 11 వేల టీఎంసీలు నీళ్లు రాష్ట్రానికి వచ్చినా వాటిలో 954 టీఎంసీలు మాత్రమే వాడుకున్నామని తెలిపారు

# భవానీ దీక్షలు విరమణ ఏర్పాట్లు పరిశీలించిన నగర పోలీసు కమిషనర్




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**భవాని దీక్షల విరమణ సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల టెంపుల్ పరిసర ప్రాంతాలను నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు పరిశీలించారు. ఈ నెల21 తేదీ నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం 25 తేదీన జరుగు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది భక్తులు అమ్మవారి మాలాధారణ చేసి ఇరుముళ్లను (దీక్షా విరమణ) సమర్పించుకోవడానికి విజయవాడ వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో గురువారం పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దేవస్థాన అధికారులు మరియు ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవాని దీక్ష విరమణ సందర్భంగా హెూమగుండాలు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని, విరుముడుల స్టాండ్ లను ఏర్పాటు చేయు ప్రదేశాన్ని పరిశీలించారు. భవాని భక్తుల ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలను, , ప్రసాదం కౌంటర్ల ప్రదేశాలు మరియు గిరి ప్రదక్షణ ఏరియాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గిరిప్రదక్షణ సమయంలో రోడ్లపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. గిరిప్రదక్షణ, టెంపుల్ పరిసర ప్రాంతలను పరిశీలించి అమ్మవారి దర్శనానికి వచ్చే భవాని భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన అయ్యేవిధంగా మరియు గిరి ప్రదక్షణ సమయంలో భవాని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు మరియు సలహాలను అందించారు. అదేవిధంగా క్యూలైన్లను, దర్శనం అనంతరం భక్తులు వెళ్లు మార్గాలను పరిశీలించి, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు, డి.సి.పి. గౌతమి షాలి, ఎ.డి.సి.పి.లు గుణ్ణం రామకృష్ణ , ఏ.వి.యల్.ప్రసన్న కుమార్, ఏ.సి.పి.లు దుర్గారావు , రామచంద్ర రావు , ఇనస్పెక్టర్లు గుమ్మడి గురు ప్రకాష్ , ఉమా మహేశ్వర రావు , కొండలరావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, దేవస్థాన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అదానీ స్కాంపై ఇండియా బ్లాక్ నిరసన




**న్యూఢిల్లీ :** అదానీ కుంభకోణంపై సంయుక్త పార్లమెంటరీ విచారణ (జెపిసి) చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ గురువారం పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టింది. నిరసనలో భాగంగా "మోడీ, అదానీ ఏక్ హై, అదానీ సేఫ్ హై" అని రాసి వున్న స్టిక్కర్లను, నల్లని జాకెట్లను ధరించారు. పార్ల మెంటు ఎదుట బైఠాయించి, మోడీ, అదానీలకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ప్రియాంక గాంధీ సహా ప్రతిపక్ష ఎంపిలందరూ ఈ నిరసనలో పాల్గొన్నారు. అయితే ఈ ఆందోళనకు టిఎంసి దూరంగా ఉంది. అదానీపై ప్రధాని మోడీ దర్యాప్తు చేపట్టరని, ఎందుకంటే అది స్వయంగా తనపైనే విచారణకు ఆదేశించినట్లవుతుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ' మోడీ ఔర్ అదానీ ఏక్‌హై, దో నహీ హై, ఏక్ హై ' అంటూ నిరసన తెలిపారు. అదానీ స్కామ్‌తో భారతీయ వ్యాపారవేత్తల ప్రతిష్ట ప్రశార్థకంగా మారిందని కాంగ్రెస్ ఎంపి గుర్జీత్ సింగ్ ధ్వజమెత్తారు ఓ వ్యక్తి దేశ ప్రతిష్టను కించపరిచాడని, దేశం యావత్తు అదానీపై నిషేధం విధించిందని మండిపడ్డారు. ప్రధాని సమాధానం చెప్పాలని, జెపిసి ఏర్పాటు చేయాలని అన్నారు.లంచం, మోసం నేరారోపణలపై అమెరికా కోర్టులో దాఖలైన అభియోగ పత్రంపై పార్లమెంటులో చర్చ జరపాలని, ఈ అంశంపై ప్రధాని మోడీ సభలో మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

# ఈనెల 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు

## రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

**విజయవాడ పశ్చిమ డిశంబరు 5:(వార్తా ప్రభ (ప్రతినిధి)** ఈ నెల 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్ధరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాలకు మూడు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని, 11 వ తేదీన నోటిఫికేషన్ విడుల అవుతుందని,14 వ తేదీన మొదటి అంచె సాగునీటి వినియోగదారుల సంఘాలకు , 17 వ తేదీన డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు,ప్రాజెక్టు కమిటీలకు 20 వతేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పథంతో పనిచేసే వ్యక్తులు ఈ సంఘాలకు ప్రతి నిధులుగా ఉండటం ఎంతో అవసరమని, అటు వంటి ఎన్నికల్లో ఎటు వంటి వర్గ, పార్టీ పోరు లేకుండా సాధ్యమైనంత మేర ఏకగ్రీవంగా ప్రతి నిధులను ఎన్నుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దేశానికి వెన్నెముఖ అయిన రైతాంగం సంక్షేమాన్ని కాంక్షిస్తూ 2015 లో తమ ప్రభుత్వం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి ఎన్నికల ద్వారా ప్రతి నిధులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం వాటి విలువను గుర్తించ కుండా 2020లో సాగు నీటి సంఘాలను అన్నింటినీ రద్దు చేయడం జరిగిందన్నారు. రైతులు, వ్యవసాయం పై గత ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యదోరణికి ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం సాగు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు ఎటు వంటి నిధులు విడుదల చేయకుండా ప్రాజెక్టులను అన్నింటినీ గాలికి వదిలేసిందన్నారు. ఫలితంగా గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ ప్రాజెక్ట్ గేట్లు




కొట్టుకు పోవడం జరిగిందన్నారు. ఈ మధ్య రైవస్ కెనాల్ గేటు కూడా కొట్టుకు పోయినట్లు ఆయన తెలిపారు. అటు వంటి పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకై తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజక్టుల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నిజమైన విజేతలు




ప్రశాంతమైన చిత్తము
పుట్టించును సంతోషము
అదే అసలు ఐశ్వర్యము
తెలుసుకొనుము ఈ సత్యము
మనశ్శాంతి లేకుంటే
ఎంత ఉన్న గుండు సున్న
అదే గనుక మనదైతే
లేదు అంత కన్న మిన్న
ఇంద్రియాలపైన అదుపు
జీవితాల్లో గెలుపు
జయిస్తే మగధీరులు
విశ్వంలోనే విజేతలు
దుర్గుణాల నియంత్రణ
జీవితాలకు రక్షణ
ఆదిలోనే అణచితే!
జీవితాంతము ఘనతే!

**-గద్వాల సోమన్న,**

9966414580

## ఆధార్ నమోదు కేంద్రాలను వినియోగించుకోండి



**తొట్టంబేడు:డిసెంబరు 05 (వార్తాప్రభ)** ఆధార్ నమోదు కేంద్రాలను వినియోగించుకోండి శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని 4 సచివాలయ కేంద్రాలలో 26వ తేది నుంచి 29వ వరకు స్పెషల్ ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు సోమవారం ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. డిజిటల్ సహాయకులను వెరిఫికేషన్ అధికారులుగా,సంబంధిత వెల్ఫేర్ సహాయకులను, మహిళా పోలీసులను సహాయకులుగా నియమించినట్లు తెలిపారు. పూడి, చియ్యవరం, పెద్ద కన్నలి, తాటిపర్తి, రౌతు సురమాల గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బోధించే గురువులపై దాడి హేయమైన చర్య



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 05(వార్తా ప్రభ (ప్రతినిధి):–** కడప జిల్లా రాయచోటి కొత్తపాలెం ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిపై జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరమని ఇలాంటి సంఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఏపీ జరిగిన ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సంఘటనలో ఇజాజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుని పై విద్యార్థులు దాడి చేయడంతో ఆ దాడిలో ఉపాధ్యాయుడుమ మరణించడం జరిగింది, బోధించే గురువులపై కోస్తే దాడులకు పాల్పడడం తగదని లాంటి సంస్కృతి విద్యార్థులకు చేరటం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాప్టో పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ వెంకటేశ్వర్లు మరియు ఎంఈఓ పుష్పలత కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో ఎన్టీఆర్ జిల్లా ఛైర్మన్ సయ్యద్ ఖాసిం,కె శ్రీనివాసరావు, నరేంద్ర, ఆర్మ్ స్ట్రాంగ్,రెడ్ స్టార్, దుర్గాప్రసాద్,మునీర్ భాష,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ ద్వారా రైతులకు రాయితీలు

**కలువాయి ఉద్యాన శాఖ అధికారి మిథిలా**



**కలువాయి డిశంబర్ 05 (వార్తప్రభ)** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యాన శాఖ ద్వారా స్మాల్ నర్సరీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని మండల ఉద్యాన శాఖ అధికారి మిథిలా తెలిపారు . యూనిట్ కాస్ట్ 15 లక్షలు ఉంటుందని అందులో 7.5 లక్షలు ఉద్యాన శాఖ ద్వారా రైతులు రాయితీ పొందవచ్చునని 60ఐ40 అడుగుల కలెక్షన్ సెంటరుకు 6 లక్షల రాయితీ మరియు సోలార్ కోల్డ్ రూం ఏర్పాటు చేసుకునే రైతులకు 5.25 లక్షలు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులు మరిన్ని వివరాల కోసం ఉద్యాన శాఖ అధికారి వారిని సంప్రదించాల తెలిపారు.

## వ్యాగన్ వర్క్ షాపులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 (వార్తా ప్రభ (ప్రతినిధి):–** రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను పురస్కరించుకుని గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపులో బుధ, గురువారాల్లో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 1999 మంది ఓటర్లకు గాను 1895 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 1719 మంది పురుషులు, 176 మంది మహిళలు ఉన్నారు. 94.81 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మూడు పోలింగ్ బూత్ ల వద్ద ఆర్పీఎఫ్ సిబ్బంది పర్యవేక్షణలో అధికారులు ఏర్పాట్లు చేశారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు ఓట్లు వేయించుకునేందుకు కార్మికులను ప్రలోభాలకు గురి చేసినట్లు ఆరోపణలు చేసుకున్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం

**అనుమసముద్రంపేట డిసెంబరు 05 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలంలోని గ్రామాల్లోశుక్రవారం నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిసెంబర్ 6 తేదీ నుంచి 2025 జనవరి 6 వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఈ సదస్సులో రెవిన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు వచ్చిన అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు డిసెంబర్ 6 తేదీన అనుమ సముద్రంపేట డిసెంబరు 7 తేదీన అనుమసముద్రం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు అలాగే డిసెంబర్ 9వ తేదీన కాకర్లపాడు 10 తేదీన గుంపర్లపాడు 11వ తేదీన కావలి ఎడవల్లి 12వ తేదీన కొండమీద కొండూరు 13వ తేదీన కుప్పురుపాడు 16వ తేదీన శ్రీ కొలను 17వ తేదీన చిరమణ 18వ తేదీన పెద్దబ్బీపురం 19వ తేదీన గుడిపాడు 20వ తేదీన పొనుగోడు 21న రాజవోలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు అలాగే 23వ తేదీన దూబగుంట 26వ తేదీన చౌట భీమవరం 27వ తేదీన జువ్వలగుంటపల్లి 28వ తేదీన అక్బరాబాదు 30వ తేదీన హసనాపురం 31వ తేదీన చందలూరుపాడు గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు అలాగే 2025 జనవరి 2వ తేదీన కూనలమ్మ పాడు 3 తేదీన వేల్పులగుంట 4 తేదీన జమ్మవరం 6 తేదీన పందిపాడు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు కావున ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన, కుంకుమార్చన

**శ్రీకాళహస్తి డిసెంబరు 05 (వార్తాప్రభ)** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం 6వ రోజు లక్ష బిల్వార్చన, కుంకుమార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు, అర్చకులు మరియు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# రానున్న రోజులలో ఏ ఎన్నిక జరిగిన బా.రా.స.దే విజయం-బా.రా.స. నేత రవీందర్ యాదవ్.




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 5: (వార్తాప్రభ)** :టైకాన్ కేరళ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నేత రవీందర్ యాదవ్ హాజరయ్యారు.టైకాన్ కేరళలో మెంబర్ గా ఉన్న రవీందర్ యాదవ్ గురువారం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేరళలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసే వెళ్లారు.కాగా ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో అభివృద్ధి,సంక్షేమంపై పలు కీలక సూచనలు చేశారు. పేదల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రసంగించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. టైకాన్ కేరళ సంస్థ నిర్వహిస్తున్న మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ కార్యక్రమంలో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు.భారాస పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కేటీఆర్ ను ముఖ్య అతిధిగా ఆహ్వానిస్తున్నారని,అదే భారాస పాలనలో జరిగిన అభివృద్ధికి నిదర్శనం అన్నారు.అధికారంలో ఉన్నా లేకున్నా..సామాన్య ప్రజల కోసం, అభివృద్ధి,సంక్షేమంపై నిరంతరం సూచనలు చేస్తూ కేటీఆర్ ముందుంటారన్నారు. తెలంగాణలోనూ భారాస అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కేటీఆర్ మున్సిపల్,ఐటీ శాఖ మంత్రిగా హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దారని కొనియాడారు.ప్రజలు కాంగ్రెస్, భారాస పాలనను పోల్చి చూసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నిక జరిగినా భారాసదే విజయం అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం లేకున్నా.. సాగు భళా

- పెరిగిన సాగు విస్తీర్ణం.. ధాన్యం దిగుబడిలో రికార్డు
- ప్రాజెక్టుల కింద పెరిగిన ఆయకట్టు
- కృష్ణా, గోదావరి జలాల వాటాలపై పంతం
- ప్రాధాన్య క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేసే లక్ష్యం



**హైదరాబాద్, డిసెంబర్ 5:(వార్తాప్రభ)** వ్యవసాయ ప్రాధాన్యతకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే సాగునీటి రంగంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే కృష్ణా జలాల పంపిణీలో న్యాయంగా రాష్ట్రానికి రావాల్సిన వాటాను సాధించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన లోటుపాట్లు, విధ్వంసకర పరిస్థితులపై ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేత పత్రం సమర్పించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. లక్ష కోట్లతో అప్పటి ప్రభుత్వం నిర్మించి కాళేశ్వరంలో మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు కుంగిపోయిన తీరుపై ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలోనే చర్చకు పెట్టింది. నీటిపారుదల రంగంలో పదేండ్లలో పెట్టిన ఖర్చులు, తెచ్చిన అప్పులు, ఆయకట్టు తీరుతెన్నులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవకతవకలపై విచారణకు ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ ను నియమించింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రాధాన్యమిచ్చింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపైనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కేంద్రీకరించారు. నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులపై ముందుగా ఫోకస్ చేసింది. రూ.241 కోట్ల ఖర్చుతో దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేలా పనులు ప్రారంభించింది. 2025 మార్చి నాటికి ఈ పనులు పూర్తి చేయాలని టార్గెట్?గా పెట్టుకుంది. గోదావరి బేసిన్ లో ఉన్న చిన్న కాళేశ్వరం, మోదికుంట, లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టు, కృష్ణా బేసిన్ లో కోయిల్సాగర్, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, డిండి, ఎస్ఎల్బీసీ పనులు ఈ ప్రాధాన్యత జాబితాలో చేర్చింది. ఏడు జిల్లాలను సస్యశ్యామలం చేసే దేవాదుల ఎత్తి పోతల ప్రాజెక్టుకు అవసరమైన 2,947 ఎకరాల భూసేకరణ చేపట్టి.. 89,312 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వం మొట్టమొదటగా కొబ్బరికాయ కొట్టి అసంపూర్తిగా వదిలేసిన పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును ఆర్థిక సాయం అందించాలని అధికారం చేపట్టిన తొలి రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు విజ్ఞప్తి చేశారు. ప్రధానిమంత్రి కృషి సించాయి యోజన పథకంలో ఈ ప్రాజెక్టును చేర్చి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆగస్ట్ 15వ తేదీన ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టును ముఖ్య మంత్రి ప్రారంభించారు. గత ప్రభుత్వం రూ. 7400 కోట్లు ఖర్చు పెట్టి.. ఒక్క ఎకరం కూడా నీళ్లు ఇవ్వకుండా వదిలేసిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం 482.87 కోట్లతో ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసింది. 9 కిలోమీటర్ల రాజీవ్? లింక్ కెనాల్ ద్వారా సీతారామ నీటిని నాగార్జునసాగర్ కెనాల్ కు అనుసంధానం చేసి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించటం రికార్డు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీటితో పాటు ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు రక్షిత తాగునీటిని అందించే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును గత ప్రభుత్వం విస్మరించింది. ఎస్ఎల్బీసీ పనులను ప్రజా ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. సాంకేతిక నిపుణులతో కమిటీ వేసి అత్యాధునిక యంత్ర పరికరాలను విదేశాల నుంచి తెప్పించింది. 2027 సెప్టెంబర్ లోగా పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో రూ. 4,658 కోట్లు కేటాయించింది. 2014కు పూర్వం ప్రతిపాదించిన నారాయణపేట్–కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులకు ఫిబ్రవరి నెలలోనే ప్రజా ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పాటు మక్తల్, నారాయణపేట్ నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు, తాగునీటిని అందించే ఈ ప్రాజెక్టుకు రూ.4350 కోట్లు కేటాయించింది. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు తో పాటు సీతారామ లిఫ్ట్, సమ్మక్క–సారక్క ప్రాజెక్టు కు అవసరమైన అనుమతులను తెచ్చుకునేందుకు ప్రభుత్వం కేంద్రంతో, మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ బరాజ్ గతేడాది అక్టోబర్లో కుంగిపోగా, అన్నారం, సుందిళ్ల బరాజ్లలో బుంగలు పడి ప్రమాదకర పరిస్థితి తలెత్తింది. లోపాలను గుర్తించి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యల బాధ్యతను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ)కి అప్పగించింది. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ మధ్యంతర నివేదికలోని సిఫారసుల ఆధారంగా వానాకాలం ప్రారంభానికి ముందే బరాజ్లకు అత్యవసర మరమ్మతులు నిర్వహించింది. జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలు నిర్వహించింది. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే రాష్ట్రంలో పంటల సాగువిస్తీర్ణం పెరిగిందని గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది. ఎన్డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం ఈ ఏడాది మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్ల్లో చుక్క నీటిని నిల్వ చేయలేదు. కాళేశ్వరం నుంచి ఒక్క చుక్క నీళ్లు లిఫ్ట్ చేయకుండానే ఈ ఏడాది సాగునీటి ప్రాజెక్టుల కింద రికార్డు స్థాయి లో పంటలు సాగయ్యాయి. ఈ వానాకాలంలో 67 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, 153 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరగడం విశేషం. రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధిక రికార్డు. యాసంగిలో కూడా 42.11లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని ప్రభుత్వం ఇటీవలే సాగునీటి ప్రణాళికను విడుదల చేయటం గమనార్హం. కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణకు న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాలను దక్కించుకోవాలని, ఈ నీటిని వినియోగించేలా చేపట్టిన అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది.నీటి వాటాలు, గోదావరి కృష్ణా జలాల పంపిణీలో తెలంగా ణకు ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని అధికారం చేపట్టినప్పటి నుంచీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో అడుగులేస్తున్నారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉండగా.. ఏపీలో కేవలం 30 శాతం ఉంది. అంతర్జాతీయ నీటి సూత్రాల ప్రకారం కృష్ణా జలాల్లోని 1005 టీఎంసీల్లో 70 శాతం రాష్ట్ర వాటా సాధించేలా ట్రిబ్యునల్ ఎదుట సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించటం గమనార్హం.

# కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది. -బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 5 (వార్తాప్రభ):** భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కానీ 6 గ్యారెంటీలు,66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసనగా శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో ర్యాలీగా వెళ్లి రెవెన్యూ సూపరిండెంట్ కి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ వైఫల్యాలను అమలు కాని హామీలను వివరిస్తూ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దనెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి ఈరోజు తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు.6 గ్యారంటీలు అన్నారు 420 హామీలు ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచు లేక రాష్ట్ర ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని గృహలక్ష్మి, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇల్లు, చదువుకునే బాలికలకు స్కూటీలు,కొత్త పెన్షన్స్,కొత్త రేషన్ కార్డ్స్,నిరుద్యోగులకు 4 వేల పెన్షన్,దివ్యాంగుల పెన్షన్స్,బీడీ కార్మికుల పెన్షన్స్, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు,ఇలా అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు.రైతులకు రైతు బీమా అన్నారు,పండిన పంటకు బోనస్ అన్నారు చివరకు రైతు పండించిన పంటలను కొనలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, వారు అవలంబించిన ఆనవాళ్లను ఈ ప్రభుత్వం కూడా మూట కట్టుకొని పరిపాలన చేస్తున్న సందర్భంలో ఏదో ఒక రోజు ప్రజలు సరైన తీర్పిస్తారు మొన్న కెసిఆర్ కు పట్టిన గతి రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు,మణి భూషణ్,బుచ్చిరెడ్డి,నాగులు గౌడ్,మహిపాల్ రెడ్డి,ఎల్లేష్,రామ్ రెడ్డి,మాణిక్,శ్రీధర్ గౌడ్,భూపాల్ రెడ్డి,నరసింగరావు,ఆంజనేయులు సాగర్,నరసింహ చారి,గోపాల్ రావు,సీతారామరాజు,రాజేష్ గౌడ్ రమణయ్య,లక్ష్మణ్, మహేష్,అజిత్,చంద్రశేఖర్ యాదవ్,శివ సింగ్,వీరు యాదవ్,శాంతిభూషణ్,కోటేశ్వరరావు రవి గౌడ్,జితేందర్,శ్రీనివాస్ యాదవ్,విజయేందర్,పవన్ యాదవ్,అరవింద్,జితేందర్ ,పద్మ ,మేరీ,వరలక్ష్మి,విజయలక్ష్మి,జ్యోతి, అనూష,క్రాంతి,కృష్ణ దాస్,ఆంజనేయులు యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# చేనేత అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

- చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి
- హైదరాబాద్ లో "సేవ్ ద వీవ్" చేనేత ప్రదర్శన ప్రారంభం
- హాజరైన నటి రేణు దేశాయ్



**హైదరాబాద్, డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)** చేనేత కార్మికుల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, చేనేత వస్త్రం అమ్మ చల్లని ఒడి వంటిందని రేఖా రాణి అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ, రూమ్9 సహకారంతో జూబ్లిహిల్స్ రోడ్ నెంబర్ 41లో ని రూమ్9 పాప్ అఫ్ స్టోర్ లో ఏర్పాటు చేసిన సేవ్ ది వీవ్ 6– రోజుల చేనేత వస్త్ర ప్రదర్శన ను రేఖా రాణి గురువారం ప్రారంభించారు. నటి, శ్రీ ఆద్య యానిమల్ షెల్టర్ వ్యవస్థాపకురాలు రేణు దేశాయ్ జ్యోతి ప్రజల్వన చేశారు. రేఖా రాణి మాట్లాడుతూ భారతీయ సంస్క–తిలో చేనేతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రాచీన కళ గా ఉన్న చేనేత కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. రేణు దేశాయ్ మాట్లాడుతూ నేటి యువత బాధ్యతగా చేనేతను ఆదరించి, ప్రోత్సహించాలన్నారు. రూమ్9, సెలెబ్రిటీ సీక్రెట్స్ ఫౌండర్ డాక్టర్ మాధవి చౌదరి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ కొనసాగుతున్న ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ లో ని అనేక జిల్లాల నుండి ఇక్కడ హ్యాండ్ లూమ్ , పట్టు, కాటన్, డ్రెస్ మేటీరియల్స్, హ్యాండిక్రాఫ్ట్స్ వంటి వేలాది రకాల వస్త్రోత్పత్తులు అందుబాటులో ఉంచారని వివరించారు. పద్మశ్రీ పద్మజా రెడ్డి, సామాజికవేత్త విలేఖ బోయపాటి, నటి ప్రగతి మహావాది, కాలా తాటికొండ – డా. నిర్లేపా క్రొవ్విడి, సీఎస్బీ ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకురాలు బాల లత మల్లవరపు, తెలంగాణ అదనపు కార్మిక కమిషనర్ డాక్టర్ ఈ.గంగాధర్, తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతాము-శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 5 (వార్తాప్రభ):** ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ లోని శిల్పరామం దగ్గర గల మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరికరించి అభివృద్ధి చేసిన జంక్షన్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్,తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రంగారెడ్డి,డీసీ మోహన్ రెడ్డి,డీసీ ముకుంద రెడ్డి,కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరికరించి అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అని, దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అన్ని హంగుల తో,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగినదన్నారు. ప్రజలు,వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలి ని తీర్చిద్దిద్దడం జరిగినదనీ,,చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన ఏర్పాట్లు చేయడం జరిగినదన్నారు,పిల్లలు, వృద్ధులు,ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా,కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం జరిగినదని,నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సమ్మారెడ్డి,మంత్రి ప్రగడ సత్యనారాయణ రావు, శ్రీను,పింటు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించండి

## రాయిశెట్టి ఉపేందర్ మాదిగ జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత



**తొర్రూర్ డిసెంబర్ 5 (వార్తా ప్రభ)** అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి అయిన విశ్వరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను వాడవాడ నా ఊరు ఊరు నా ఘనంగా నిర్వహించాలని జాతీయ అంబెద్కర్ అవార్డు గ్రహీత రాయిశెట్టి ఉపేందర్ మాదిగ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో ఉన్న అణగారిన పేద పీడిత వర్గాల ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు అంబేద్కర్ దేశంలో ఉన్న నిశ్చలమెట్ల కుల వ్యవస్థ మను ధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా పోరాటం చేసి మనుధర్మ ప్రతులను మంటల్లో కాల్చి నిమున వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు పరిత్యాపించి గొప్ప దార్శనికుడు బిఆర్ అంబేద్కర్ ఆయన యొక్క ఆలోచన విధానాన్ని నేటి విద్యార్థులు యువత అలవర్చుకొని ఆయన ఆశయం కోసం పోరాటం చేయాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అంతిమంగా రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన మరో లారీ

## ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి



**దంతాలపల్లి డిసెంబర్ 5 (వార్తా ప్రభ)** ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పై ఆగి ఉన్న లారీని మరో లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బిరి శెట్టి గూడెం గ్రామ శివారులో చోటుచేసుకుంది. గురువారం దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హర్యానా నుండి విజయవాడకు వెళ్లే బాస్మతి బియ్యం లోడు లారీ నంబర్ AP 39 UB 2169 ను నడిపిన ఎస్.కె .షాకీర్ అట్టి లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ బీరిశెట్టి గూడెం గ్రామంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న మరొక లారీని TS 03 UB 6789 ని వెనుక ఢీకొట్టగా, .సాకీర్ నడిపే లారీలో నిద్రిస్తున్న మరొక తోటి డ్రైవర్ కు తీవ్ర గాయాల అయ్యి, స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్ లోనే మృతి చెందాడని ఆయన తెలిపారు. ఈ ఘటనలో లారీలు ద్యమేజి కావడం జరిగిందని, ఈ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి పేరు ఎస్.కె ఇర్ఫాన్ వయసు 23 సంవత్సరములు ఇతనిది సింగార గ్రామం హర్యానా రాష్ట్రానికి చెందిన వాడని, మృతుడు యొక్క సోదరుడు జఫ్రూ,హర్యానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారిని సత్కరించిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, డిసెంబర్5(వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఎన్నికల్లో గెలుపొందారు. మేడ్చల్ జిల్లా ఎన్నికల్లో ఆరిఫ్ వైస్ ప్రెసిడెంట్ గా,మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా కృష్ణ, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి శేరి సతీష్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ లల్ మంచ్ స్టేట్ కో ఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్,115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 47 కిలోమీటర్ల పరిధిలో వైజాగ్ మెట్రో

**విశాఖపట్టణం, డిసెంబర్ 5, (వార్తాప్రభ):**: విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీ. అభివృద్ధి తోపాటు.. ట్రాఫిక్ కష్టాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. అటు సిటీ విస్తరిస్తోంది. దీంతో మెట్రో సర్వీసు అనివార్యమైంది. ఏళ్ల తరబడి మెట్రో డిమాండ్ ఉంది. ఎట్టకేలకు అది సాకారం కాబోతోంది.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. తాజాగా.. మొదటి దశలో చేపట్టే పనుల డీపీఆర్కు అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఈ నిర్ణయంపై విశాఖ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే విశాఖలో ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారుడీపీఆర్ ప్రకారం.. విశాఖ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు సుమారు 47 కిలోమీటర్ల పరిధిలో ఉంటుంది. ఇందులో గురుద్వారా–పాత పోస్టాఫీసు, తాటిచెట్లపా లెం–చినవాల్తేరు, స్టీల్ప్లాంటు–కొమ్మాది మార్గాల్లో మూడు కారిడార్లు ఉండనున్నాయి. వీటి మధ్య మొత్తంగా 42 రైల్వే స్టేషన్లు రానున్నాయి. దీనికోసం 11 వేల 498 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు. వడ్లపూడి, శ్రీనగర్, చినగంట్యాడ, స్టీల్ప్లాంటు, గాజువాక, ఆటోనగర్, బీహెచ్పీవీ, షీలానగర్, కాకానినగర్, ఎన్ఏడీ, మాధవధార, మురళీనగర్, ప్రభుత్వ పాలిటెక్నిక్, విమానాశ్రయం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, గురుద్వారా, ఎంవీపీ కాలనీ, వెంకోజిపాలెం, హనుమంతువాక, మద్దిలపాలెం, ఆదర్శనగర్, జూపార్క్, ఎండాడ, శిల్పారామం, మధురవాడ, కొమ్మాది, క్రికెట్ స్టేడియం స్టేషన్లు ఉన్నాయి. గురుద్వారా– పాత పోస్టాఫీసు మధ్య సుమారు 5 కిలోమీటర్లు ఉండనుంది. ఇందులో మొత్తం స్టేషన్లు ఉన్నాయి. ఆర్టీసీ కాంప్లెక్సు, డాబాగార్డెన్స్, సరస్వతీ పార్క్, పూర్ణామార్కెట్, ద్వారకానగర్, పాతపోస్టాఫీసు. కారిడార్ 3 తాటిచెట్లపాలెం–చినవాల్తేరు మధ్య 6.75 కిలోమీటర్ల మేర ఉండనుంది.

# 150 మందికి దుప్పట్ల పంపిణీ

● తమ కుటుంబ సభ్యుల పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం ● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** తమ కుటుంబ సభ్యుల పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో తొర్లికొండ నాగచైతన్య 9వ వర్ధంతి సందర్భంగా ఆమె తల్లిదండ్రులు వెంకట్రావు, వెంకట నర్సమ్మలు 150 మంది నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగచైతన్య తల్లిదండ్రులు మాట్లాడుతూ ఒక వైద్యుని నిర్లక్ష్యం వలన 20 సంవత్సరాల వయసులో గర్భిణిగా మృతి చెందిన తమ కుమార్తె పేరుమీద అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణ,రాక్ స్టార్ సభ్యులు నకరికంటి నరేష్ ,కొప్పుసాయి,వడ్డెల్లి సతీష్,నల్లాని రాఘవేంద్ర, మెల్లంపూడి వీరబాబు,మారం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోతురాజుకు గ్రామ పొంగళ్ళు

● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే సౌమ్యను సత్కరించిన అనాసాగరం గ్రామస్తులు



**నందిగామ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** పట్టణ శివారు అనాసాగరం మున్నేరు పంట కాలవద్ద వెలిసి ఉన్న పోతురాజు పొంగళ్ల కార్యక్రమాన్ని గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. గ్రామస్తులు మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో పోతురాజు సన్నిధికి చేరుకుని పొంగళ్ళు పొంగించి నైవేద్యం సమర్పించారు. అనంతరం తంగిరాల సౌమ్యను గ్రామస్తులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు పట్టణ ప్రజలు పోతురాజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం : ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ







**కాకినాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నో సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడంలో ఎనలేని పాత్ర పోషిస్తున్నారన్నారు. కాకినాడ రూరల్ గంగనాపల్లి గ్రామ పరిధిలోని బైపాస్ రోడ్డు పక్కన మామిడి తోటలో కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో హాజరై ప్రెస్ క్లబ్పై వారుకున్న అభిమానం చాటుకున్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ విశిష్టత, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అధ్యక్ష, కార్యదర్శులు పి అచ్యుత రామారావు, జిశోభన్ బాబు, కోశాధికారి కోనేటి శ్రీనివాసరావులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం పనిఒత్తిడుల్లో ఉంటూ మానసిక వేదనకు గురవుతున్నారని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులను తాము మిత్రులుగానే చూస్తామని వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. కేంద్ర,రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టు సమస్యలను వివరిస్తానన్నారు. ఇటువంటి సమ్మేళనం నిర్వహించడం ద్వారా వారిలో మానసిక ఉల్లాసం పెరిగి మరింత రెట్టింపుతో పనిచేస్తారని పద్మశ్రీ నారాయణ రావు చెప్పారు. తాము పరిష్కరించదగ్గ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని ఆమె చెప్పారు. కాకినాడ రూరల్ గంగనాపల్లి సర్పంచ్ కుమారుడు వైసీపీ నేత గీసాల శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు పని ఒత్తిడిలో ఉండడంవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారికోసం గంగనాపల్లి గ్రామంలో ఒక సామాజిక స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పద్మశ్రీ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు పలువురు జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం జర్నలిస్టుల్లో దాగివున్న తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఆటల్లో గెలుపొందిన వారికి నగదు, బహుమతులను పంపిణీ చేశారు.

# నేలను ఆరోగ్యంగా ఉంచుకోవటానికి సేంద్రియ కర్బనం ఎక్కువగా ఉండాలి - ఏడిఎ శ్రీనివాసరావు





**మైలవరం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** నేలను ఆరోగ్యంగా ఉంచుకో వటానికి సేంద్రియకర్బనం 0.751శాతం కన్నా ఎక్కువగా ఉండేటట్లు చూసుకోవా లని మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు యమ్. శ్రీనివాసరావు అన్నారు. మైలవరం డివిజన్ పరిధిలోని అన్ని ఆర్ ఎస్ కె లలో గురువారం ప్రపంచ నేల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తవాలు జీలుగ, జనుము, పిల్లిపెసర మరియు పశువుల ఎరువు లేదా వానపాముల ఎరువు నేలకు వెయ్యట ద్వారా సేంద్రియ కర్బనం పెచ్చుకోవచ్చని తెలిపారు. తద్వారా సూక్ష్మ పోషక లోపాలు సవరించుకొని ఆరోగ్య కరమైన పంట పండించవచ్చున్నారు. రబీ -2024 సీజన్లో వేసే మొక్కజొన్న, వరి, శెనగ పంటలకు ప్రధానమంత్రి పంటల భీమా పథకం ద్వారా లాభం పొందవలసినది గా సూచించారు. వరి పంటకు ఎకరానికి రూ. 126 లు , మొక్కజొన్న పంటకు రూ. 126 లు మరియు శెనగ పంటకు ఎకరా కు రూ. 56 లు ప్రీమియం నిర్ణయించటం జరిగిందన్నారు. బ్యాంక్ ద్వారా లోను తీసుకున్న రైతులకు వారి బ్యాంక్ ఖాతా నుంచి ప్రీమియం కట్టించుకోవటం జరుగుతుందన్నారు. లోను పొందని రైతులు మీసేవ (CSC) కేంద్రాల ద్వారా ప్రీమియం చెల్లించి ఈ పథకంలో నమోదు చేయించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రైతులు తదిత రులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ ఐ చాణిక్య..!




**కోడూరు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** కోడూరు ఎస్సై కె చాణిక్య కోడూరు ప్రధాన సెంటర్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.. గురువారం డాక్యుమెంట్లు లేని వాహనాలకు చలానాలు విధించారు. అలాగే మోటరు వాహనాలపై పెండింగ్ చలానాలను తనిఖీ చేశారు. పెండింగ్ చలానాలు ఉన్న వాహన యజమానులు, మీసేవ కేంద్రం ద్వారా వెంటనే చలానాలు కట్టించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవాలయంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు సంబంధించి న వివిధ అభివృద్ధి పనులలో భాగాముగా మున్నేరు ఆవల పాపమాంబవనము మరియు కళ్యాణ మండపము స్థలం నందు వివిధ అభివృద్ధి పనులు అనగా ఎలక్ట్రికల్ పనులు ,వాటర్ సప్లై,వాటర్ ట్యాంకుల నిర్మాణం, గ్రౌండ్ లెవెల్ మెరక మరియు టాయిలెట్ బ్లాక్ ల నిర్మాణంలకు ప్రారంభోత్సవ కార్యక్రమము గురువారం నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమములో బి హెచ్.వి.యస్.యన్.కిషోర్ కుమార్, డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి, జంగాల శ్రీనివాసరావు, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వాహక ఇంజనీరు,డి.రమా.జెడ్.పి.టి.సి, సభ్యురాలు,ఊట్ల. నాగమణి.గ్రామ సర్పంచ్,వేల్పుల. పద్మ కుమారి. ఆలయ. ఏ ఈ ఓ.లు.ఉ మాపతి.తిరుపలేశ్వర రావు. సూపర్ వై జర్. శ్రీనివాస్.కేశఖండ నశాల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు. జిల్లా బిసి సంఘం కార్యదర్శి కొలిపాక. బ్రాహ్మం.ఆలయ మాజీ చైర్మన్ నెల్లూరు. గోపాలరావు. ఏ ఇ లు రాజు. అరవింద్.పాలక మండలి సభ్యులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొనియున్నారు. అనంతరం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలాధారణ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

# ఒక్కసారి పెట్టుబడి లక్షలలో లాభం



**విస్సన్నపేట,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** పందుల పెంపకం ప్రారంభించడానికి మరియు అధిక లాభాలు పొందటానికి ఎలాంటి కోర్సులు నేర్చుకోకుండానే లక్షల రూపాయల లాభాన్ని పొందుతున్న వైనం తెలియ వచ్చింది. స్థానిక మండలంలో ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస్ నగర్, బీసీ కాలనీ ,సబ్ రిజిస్టర్, ఆఫీస్ బస్టాండ్ సెంటర్ తదితర ప్రాంతాలలో ఎలాంటి షెల్టర్లు లేకుండా వాటిని పెంచడం జరుగుతుంది. వ్యవసాయాన్ని అందరూ చేస్తారు కానీ అదే వ్యవసాయాన్ని కొందరు మాత్రమే అందరికన్నా భిన్నంగా చేస్తారు అలాంటి ఆలోచనలు ఉన్న వారి కోసం మరియు పందులను పెంచి లక్షాధికారులు కావాలనుకునే వారు కొందరు పందుల పెంపకంపై దృష్టి సారించి చాప కింద నీరుల లక్షధికారులు కావడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. పందుల పెంపకాన్ని ఎలా ప్రారంభించాలి సరి అయిన జాతి పందులను ఎలా ఎంచుకోవాలి ఒకవేళ పందులను పెంచాలని అనుకుంటే ప్రభుత్వం ఎలాంటి మద్దతు అందిస్తుంది ఎలాంటి వాతావరణంలో వాటిని పెంచితే ఎక్కువ లాభాలు వస్తాయి వాటికి ఏ విధమైన ఆహారం ఇస్తే బలంగా ఆరోగ్యంగా ఉంటాయి అనుమతులు మరియు లైసెన్స్ తీసుకోవాలా వద్దా అనే వాటిపై అనుభవం కలిగిన కొందరు కోర్సులు ద్వారా పిన్ టూ పిన్ ఇన్ఫర్మేషన్ పొంది పూర్తి ఆత్మవిశ్వాసంతో పందుల పెంపకాన్ని మొదలుపెట్టే ఆలోచనలో కొందరు ఉండటం జరుగుతుంది. అయితే వీటికి గ్రామాలకు దూరంగా పిగ్ ఫారాలు ఏర్పాటు చేసుకొని అన్ని అనుమతులతో ఆర్థికంగా ముందుకు ఎదగవలసి ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండా స్థానికంగా కొందరు వీధి వీధికి పందులను వదిలివేయటం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమే జరుగుతోందని సర్వత్రా అనుకుంటున్నారు.

# భూ వివాద రహిత గ్రామాలు లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు - తహసీల్దార్ శాంతి లక్ష్మి



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో డిశంబర్ 6 నుంచి జనవరి 8 వరకు అత్యంత పకడ్బందీగా గ్రామాల్లో నిర్వహణ.దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలనూ పరిష్కరిస్తామని. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని డిసెంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పెనుగంచిప్రోలు మండల తహసిల్దార్.తెలిపారు... పెనుగంచిప్రోలు మండల తహసిల్దార్ ఎ.శాంతి లక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు మండల తహసిల్దార్ శాంతి లక్ష్మి మాట్లాడుతూ అధికారుల బృందాలే గ్రామాలను సందర్శించి ప్రజల వద్దకు వెళ్లి రెవెన్యూ, భూ సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించే లక్ష్యంతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకూ, కోర్టుకేసులకు పరిష్కారం చూపేలా సదస్సులను నిర్వహించనున్నట్లు వివరించారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలను కూడా ప్రజలకు వివరించి, ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పునఃపరిశీలన చేయడం జరుగుతుందన్నారు. నిర్దేశ షెడ్యూల్ ప్రకారం తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయ శాఖల అధికారులు కూడా గ్రామానికి వెళతారన్నారు. ఏ రోజు ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనే విషయాన్ని గ్రామపంచాయతీ, టాం టాం, కరపత్రాలు తదితరాల ద్వారా ముందే తెలియజేయడం జరుగుతుందన్నారు. అన్ని పిటిషన్లను ఆన్లైన్లో రిజిస్టర్ చేసి, నిర్దేశసమయంలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. సదస్సులను అత్యంత పకడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తెచ్చేందుకు ప్రజాప్రతినిధుల సహకారంతో అధికార యంత్రాంగం కృషిచేస్తుందని పెనుగంచిప్రోలు మండల తహసిల్దార్ తెలిపారు... ఈ సదస్సుల నిర్వహణకు ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను ఖరారుచేసిందని, సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో రీ సర్వే పేరిట జరిగిన కార్యక్రమంలో కొన్ని కొత్త సమస్యలు ఎదురై ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని. వాటికి కూడా ఈ సదస్సుల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. రైత్వారీ పట్టాభూమి అయినా సెక్షన్ 22 (ఏ)లో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని. ఇలాంటి వాటికి సదస్సుల్లో సంతృప్తికర పరిష్కారం లభించనుందని పెనుగంచిప్రోలు మండలం తహసిల్దార్ శాంతి లక్ష్మి తెలిపారు.

# గుర్తు తెలియని జంతువు దాడి..

● 25 గొర్రె పిల్లలను చిత్రపద చేసి చంపేసాయి. ● మందపై దాడికి రోధిస్తున్న గొర్రెల కాపరులు.



**పలాస,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ఉద్దాన ప్రాంతం నీలావతి గ్రామంలో గుర్తు తెలియని జంతువు గొర్రె పిల్లలను చంపేసిన సంఘటన. గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మాకన్నపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు చిన్ననిలావతి గ్రామంలో ఉన్నటువంటి తోటల్లో మందలు వేస్తున్నారు. వారనుయ్య అని పిలిచే ప్రాంతంలో గొర్రెల మందను గత కొన్ని రాత్రులుగా బసవేసి ఉన్నారు. ఎప్పటిలాగే గురువారం ఉదయం కొంత మంది గొర్రెల కాపరులు గొర్రెలను, మేకలకు మేతకు తోలుకు వెళ్ళారు. గొర్రెలు, మేకల పిల్లలు (లేగకొదాలు) వద్ద కాపలాకు ఒక వ్యక్తిని సైతం ఉంచారు. రాత్రి భోజనాల నిమిత్తం అవసరమైన వంట సామాగ్రిని తీసుకురావడానికి, వంటకు అవసరమైన నీటి కోసం వెళ్ళిన సమయంలో ఎత్తైన వలలోపుకు గుర్తు తెలియని జంతువు చొరబడింది. చిన్నా పెద్దా తేడా లేకుండా చిద్రవద చేసేశాయి. పొట్టెలు పిల్లలు, ఆడ లేగకొదాలు పేగులు బయటకు వచ్చేసి, పీకలు కొరికి ఘోరంగా చంపిపడేసింది. పలాస మండలం మాకన్నపల్లి పంచాయతీకి చెందిన దాసరి ఆదినారాయణ. మద్దిల లచ్చయ్య, సాలిన కామయ్యకు చెందిన సుమారు ఇరవైఐదు గొర్రె పిల్లలు ఉన్నాయి. ఏడాదంతా కష్టపడ్డ కష్టం ఒక్కసారిగా క్రూరమృగాల బారిన పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తూ రోధిస్తున్నారు. ఇటీవల నీలావతి, మాకన్నపల్లి గ్రామంలో గుర్తు తెలియని జంతువు సంచరిస్తున్న విషయం తెలిసిందే ఆవులను, దూడలను చంపేసిన సంఘటనలు జరిగి మూడు రోజులు జరగక ముందే ఇలా జరగడంపై అందరూ భయాందోళనకు గురవుతున్నారు. మూగజీవాలపై దాడులు చేస్తున్న గుర్తు తెలియని జంతువును కనిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు. మూడు. రోజులు క్రితం. ఆవులను చంపిన జంతువు అడుగుజాడలు చూస్తే చిరుత పులిగా బావిస్తున్నారు. ఒకే సారి 25 జీవులను కోల్పోయిన గొర్రెల కాపరులకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరికి బాధ్యత-డా.కె.అప్పారావు

● ఎల్ బి ఆర్ సి ఈ ప్రకృతి క్లబ్ ఆధ్వర్యంలో చెట్టు దత్తత కార్యక్రమం




**మైలవరం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరికి బాధ్యత అని స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు. ప్రపంచ నేల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో గురువారం "చెట్టు దత్తత కార్యక్రమం" చేపట్టారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్స వం సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడు తూ ఇది పర్యావరణ పరిరక్షణకు మాత్రమే కాదు, ప్రతీ ఒక్క విద్యార్థిలో బాధ్యతాభావం పెంపొందించేందుకు ఒక గొప్ప దశగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం అందరూ ఆదరించదగిన విధంగా రూపొందించబడిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి ఒక చెట్టును దత్తత తీసుకోవాలని నిర్ణయించామని, ప్రతి విద్యార్థి తన చెట్టుకు మంచి సంరక్షణ అందించి, దానికి నీళ్లు పోయడం, ఎరువులు వేయడం, చుట్టూ శుభ్రత కాపాడటం వంటి పనులను చేపడతార ని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల కళాశాల పర్యావరణం మరింత ఆకర్షణీయంగా మారిందని,విద్యార్థుల్లో పర్యావరణ ప్రేమ పెరిగిందన్నారు. ఇది మానవత్వానికి, ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధాన్ని కాపాడే ప్రయత్నం అని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని మనస్పూర్తిగా కోరుకుంటు న్నామన్నారు. చెట్టు దత్తత కార్యక్రమా నికి డీన్ ఆఫ్ ఎకడమిక్స్ డా.ఎమ్. శ్రీనివాసరావు, ప్రకృతి క్లబ్ కో-ఆర్డినేటర్లు డా.షహీదా నిలోఫర్, డా.వి.భాగ్య లక్ష్మి, ప్రకృతి క్లబ్ స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల మొదటి సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్

**కాకినాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) మొదటి సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల బోర్డు హాలులో ఇటీవల అకడమిక్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మేరకు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం తొలి సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ ను అకడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ నాయుడు, పరీక్షల నియంత్రణాధికారి సిహెచ్. వివి. సత్యనారాయణ విడుదల చేశారు. సెమిస్టర్ పరీక్షల ఫీజు ఈనెల 12వ తేదీ లోగా చెల్లించాలని అన్నారు. ఎగ్జామినేషన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్ పూర్తి చేయాలని, పరీక్ష ఫీజు ఆన్లైన్లో చెల్లించుకునే అవకాశం కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాల బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్లు అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో హుండీ ల ఆదాయం 1,65, 000 లక్షలు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండిలను గురువారం లెక్కించగ 1,65,533 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాలయ ఇఓ యార్లగడ్డ శ్రీనివాస్ తెలిపారు. ఇది డాలరుతో కలిపి నాలుగు నెలల అదాయమని చెప్పారు. గన్నవరం డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కోటిపల్లి వెంకట అనురాధ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ లు కాకాని బాబు అరుణ, తవ్వా పూర్ణ, అర్చకులు , గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనుర్మాసం, ముక్కోటి ఏకాదశి తదితర పండుగలను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు.

# హనుమాన్ జంక్షన్ లో సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు జన్మదిన వేడుకలు





**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు జన్మదినం గురువారం హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మండపం లో జర్నలిస్ట్ మిత్రులు వైభవంగా నిర్వహించారు. జర్నలిస్ట్ గా గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలు ఎనలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. జర్నలిస్టుగా తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న తాడి రంగారావు పలు పత్రికలలో పనిచేసి విశిష్ట వ్యక్తిగా గుర్తింపు పొంది రాష్ట్ర స్థాయిలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్నారు. అలాగే లయన్స్ క్లబ్స్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి సామాజిక బాధ్యతగా తనవంతు సేవలందిస్తున్నారు. సేవలందించంటంతో మానవత, యునైటెడ్ పీస్ ఫోర్స్ వంటి సేవా సంస్థలలో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, అర్ కె బోర్ వెల్స్ అధినేత,లయన్ మేడికొండ రామకృష్ణ , సీనియర్ జర్నలిస్ట్ లు మేదేపూడి రాజా, చలమలశెట్టి శ్యామ్ , వేగిరెడ్డి హరిచక్రవర్తి , రొంపల్లి అచ్యుత రావు, అక్కినేని ఫణీంద్ర , తోట శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణ రావు, కాకుల శ్రీనివాసరావు , వేగిరెడ్డి పాపారావు, చిలకపాటి పండు ,ముప్పాళ్ళ కిరణ్ కుమార్ , అలయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ యనమదల రమేష్, లంక రమేష్ , చాగంటిపాటి ఆంజనేయులు , బోయపాటి ప్రసాద్ , హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ కుమార్, అడ్వకేట్ గేదెల శ్రీధర్ ,తాడి లక్ష్మణ్ బాబు, గంధం రామారావు, గంపా వేంకటేశ్వరరావు, యనమదల ఈశ్వర తేజ , మోగంటి వేంకటేశ్వర రావు, అంబళ్ళ వెంకట రంగారావు. కొలపల్లి మల్లి తదితరులు పాల్గొన్నారు. కాగా హనుమాన్ జంక్షన్ మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ కాకాని అరుణ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు తదితరులు ప్రత్యేకంగా సత్కరించారు. కాగా పలువురు అభిమానులు ఫేస్ బుక్ లో, వాట్సప్ లో , ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

# కాకినాడలో వేగ జ్యుయలరీ షోరూం శుభారంభం





**కాకినాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** కాకినాడ 5 డిసెంబర్ 2024 నమ్మకం నాణ్యతలు ఆభరణాలుగా ఎన్నో ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసం చూరగొన్న వేగ జ్యుయలర్స్ గురువారం కాకినాడ లోని బాలాజీ చెరువు సమీపంలో తమ 4వ నూతన షోరూం ప్రారంభించినది. ఈ సరికొత్త షోరూం ను వేగ జ్యుయలర్స్ ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్) ప్రముఖ సినీ నటులు నందమూరి బాలకృష్ణ ప్రముఖ సినీతార సంయుక్త మీనన్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు నుంచి ప్రతి వేడుకకు మన అమ్మాయికి కొనే బంగారం విలువ ఆమె వయసు తోపాటు పెరుగుతూ వస్తుందని, బంగారమంటే ఖర్చుమాత్రమే కాదని అది భవిష్యత్తు తరాలకు సంపద అన్నారు.ఇక్కడ ఒక రకం మోడల్ చూపించమంటే వందల రకాలు చూపిస్తున్నారని ప్రముఖ సినీ నటి సంయుక్త మీనన్ సంతోషంగా అన్నారు. తమ నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సంస్థ యాజమాన్యం శ్రీ వనమా నవీన్, వనమా సుధాకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ వేగ జ్యుయలర్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణములు అందిస్తూ వారి విశ్వాసం పొందినట్లు చెప్పారు. కాకినాడ పట్టణంలో తమ షోరూం ప్రారంభించటం చాల సంతోషంగా ఉంది అన్నారు.నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా ఈరోజు నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు ప్రజలకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఆభరణం పైన విఏ 4.99% నుంచి 11.99% వరకు ఉంటుందని, బిఐఎస్ హాల్ మార్కు బంగారు ఆభరణాలు,సర్టిఫికేట్ తోటి డైమండ్స్ క్యారట్ ధర రూ.50,999లు మాత్రమేనని వారు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లను వినియోగించుకుని రాబోయే క్రిస్మస్,నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగలను, వివాహాది వేడుకలను మరింత ఆనందంగా జరుపుకోవాల్సినదిగా తెలియచేసారు. తమ షోరూం నందు సాంప్రదాయ ఆభరణాల నుండి ఆధునిక ఫ్యాషన్ ఆభరణాల వరకు చిన్న కాసు నుంచి భారీ వడ్డాణాలు వరకు, ముక్కు పుడక నుంచి ముత్యాల హారాలు వరకు,ఎన్నో రకాల ఉంగరాలు,చెవి దుద్దులు,గాజులు,నెక్ లేసులు,బ్రాస్ లెట్స్ మొదలైనవి అన్ని వర్గాల వారికి అనువైనవి అందిస్తున్నాము అన్నారు.వధువు ధరించే ఆభరణాల నుంచి రోజు ధరించే ఫ్యాన్సీ ఆభరణాల వరకు,వివాహాల కోసమైనా లేదా బహుమతిగా ఇవ్వటం కోసమైనా ఇంట్లో జరిగే వేడుక ఏదైనా వేగ తోడుంటే అది మరపురాని మధురానుభూతిని కలకాలం నిలుపుతుందని వారు చెప్పారు.

## మాజీ అధ్యక్షులు జంపాన రాఘవయ్యకు ఘన నివాళులు



**కంకిపాడు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన కృష్ణా జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు, కల్లుగీత కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసిన పోరాట యోధుడు జంపాల రాఘవయ్య కొద్ది రోజుల క్రితం మరణించారు. గురువారం పెద్దకర్మ గ్రామంలో నిర్వహించారు పార్టీలకు అతీతంగా కుల సంఘాల కల్లుగీత కార్మికులు ఆయన చిత్రపటా నికి నివాళులర్పించారు. రాష్ట్ర బీసీ నాయకులు కొనకల్ల బుల్లయ్య, మురారి వాసు, గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, గ్రామానికి చెందిన టిడిపి అధ్యక్షులు చలసాని రాధాకృష్ణ, నాయకులు కొండవీటి శివయ్య, మధుసూదన్, జంపాను వీరస్వామి, గ్రామస్తులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు.

## కొమ్మారెడ్డి పాఠశాలకు ప్రత్యేక జ్యూరీ అవార్డు ప్రధానం




**కృత్తివెన్ను,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** అత్యంత వెనుకబడిన మారుమూల గ్రామీణ ప్రాంతం లో అభివృద్ధిని ప్రోత్సహిస్తూ వేలాది మంది విద్యార్థులను భారతదేశం యొక్క బావి పౌరులుగా తయారుచేయడంలో చేసిన అవిరాళ కృషిని గుర్తించి ప్రశంసిస్తూ హైదరాబాదుకు చెందిన బ్రెయిన్ ఫీడ్ సంస్థల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ప్రత్యేక జ్యూరీ అవార్డుకు కొమ్మారెడ్డి స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ను ఎంపిక చేశారు గురువారం సాయంత్రం హైదరాబాదు మాదాపూర్ లోని హైటెక్స్ లో జరిగిన అవార్డ్స్ ప్రధాన కార్యక్రమంలో కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యంగ్ డైరెక్టర్ కొమ్మరెడ్డి చైతన్య అందుకున్నారు. అంతేకాకుండా అత్యంత విద్య ప్రమాణాలు అత్యంత మౌలిక వసతులు అత్యుత్తమ విద్య సాంస్కృతిక కార్యక్రమాలు అనే మూడు విభాగాలలో మరియు ఈటి టెక్ బ్లేజర్ అవార్డు కూడా ప్రధానం చేశారు.

## చేనేత అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

- చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖా రాణి
- హైదరాబాద్ లో "సేవ్ ది వీవ్" చేనేత ప్రదర్శన ప్రారంభం
- హాజరైన నటి రేణు దేశాయ్



**హైదరాబాద్,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** చేనేత కార్మికుల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, చేనేత వస్త్రం అమ్మ చల్లని ఒడి వంటిందని రేఖా రాణి అభివర్ధించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ, రూమ్9 సహకారంతో జూబ్లిహిల్స్ రోడ్ నెంబర్ 41లో ని రూమ్9 పాప్ అఫ్ స్టోర్ లో ఏర్పాటు చేసిన సేవ్ ది వీవ్ 6- రోజుల చేనేత వస్త్ర ప్రదర్శన ను రేఖా రాణి గురువారం ప్రారంభించారు. నటి, శ్రీ ఆద్య యానిమల్ షెల్టర్ వ్యవస్థాపకురాలు రేణు దేశాయ్ జ్యోతి ప్రజల్వన చేశారు. రేఖా రాణి మాట్లాడుతూ భారతీయ సంస్క-తిలో చేనేతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రాచీన కళ గా ఉన్న చేనేత కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. రేణు దేశాయ్ మాట్లాడుతూ నేటి యువత బాధ్యతగా చేనేతను ఆదరించి, ప్రోత్సహించాలన్నారు. రూమ్9, సెలెబ్రిటీ సీక్రెట్స్ ఫౌండర్ డాక్టర్ మాధవి చౌదరి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ కొనసాగుతున్న ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ లో ని అనేక జిల్లాల నుండి ఇక్కడ హ్యాండ్ లూమ్ , పట్టు, కాటన్, డ్రెస్ మేటీరియల్స్, హ్యాండిక్రాఫ్ట్స్ వంటి వేలాది రకాల వస్త్రోత్పత్తులు అందుబాటులో ఉంచారని వివరించారు.

## గ్రంథాలయ సెస్ చెల్లింపుకై కమీషనర్‌కు వినతి..





**గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘం నుండి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించవలసిన గ్రంథాలయ సెస్‌ను చెల్లించాలనీ విజ్ఞప్తి చేస్తూ.. జిల్లా సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగి ఐవివి రామారావు, షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయ అధికారి బీరం వెంకట రమణలు గురువారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రావాల్సిన బకాయిలు మొత్తాన్ని కమీషనర్ దృష్టికి తీసుకువెళ్ళారు. సాధ్యమైనంత త్వరలో గ్రంథాలయ సంస్థకు సెస్ బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ శ్రీనివాసరావువ తమను కలిసిన గ్రంథాలయ సంస్థ ప్రతినిధులకు హామి ఇచ్చారు.

**రాజేంద్రనగర్, శాఖా గ్రంథాలయం నందు.. :** శాఖా గ్రంథాలయం రాజేందర్ నగర్ బుధవారం పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి 102వ జన్మదినోత్సవ సందర్భంగా శ్రీ అవిర్నేని వెంకటేశ్వరరావు గారు ఘంటసాల వారి దేశభక్తి గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో లంక సురేంద్ర, సాహితీ స్రవంతి అధ్యక్షులు గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, సురేష్ గారు, ఏ తిరుమల రావు గారు, వై. సరోజినీ గారు, గ్రంథాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవతా.. గుడివాడ వారీ కెరీర్ గైడెన్స్ - నైతిక విలువలు



**గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** బుధవారం మధ్యాహ్నం 3-00 గంటలకు బేతవోలు జి.ఎస్.జి హైస్కూల్ నందు కెరీర్ గైడెన్స్, నైతిక విలువలు.. ఉమ్మడి క్రష్ణాజిల్లా అధ్యక్షులు శ్రీమతి దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ వైస్ ప్రెసిడెంట్ దండమూడి సీతారామ స్వామి గార్ల చే బోధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మానవతా సభ్యులు ఆలీ గారు, మెరుగుమాల బ్రహ్మయ్య గారు, చలువాది మోహనరావు గార్లు పాల్గొన్నారు. కార్యదర్శి నందమూరి పద్మజ వందన సమర్పణ గావించినారు. 10వ తరగతి విద్యార్థులు ఎస్. పవన్ కల్యాణ్ కు మొదటి బహుమతి, వై.మేఘనకు రెండవ బహుమతి, 9వ తరగతి విద్యార్థులు ఎన్ .భానుశ్రీ కి మొదటి బహుమతి, ఎస్.కె. ఫకీమ్ కు రెండవ బహుమతి, నగదు 500, 300 చొప్పున ఇవ్వటం జరిగింది. సర్టిఫికెట్, మెమంటోలు కూడా ఇవ్వటం జరిగింది. మానవతా కార్యవర్గ సభ్యులకు సహకరించిన పాఠశాల యాజమాన్యానికి కార్యదర్శి నందమూరి పద్మజ తెలియజేశారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయానికి 70 కుర్చీల బహుకరణ

- దాతలకు ఇవో గోపాలరావు ధన్యవాదాలు..



**గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** ఆలయాల అభివృద్ధిని కాంక్షించే భక్తులు సహకరించే దాతలు తదితరులకు కలియుగదైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అన్ని వేళలా ఉంటాయని జగన్నాధపురంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. పట్టణానికి చెందిన భక్తులు సమయమంత్రి విద్యాసాగర్ రామలక్ష్మి దంపతులు వేంకటేశ్వరస్వామి ఆలయానికి 70 కుర్చీలను బహుకరించారు. గతంలోను 30కుర్చీలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ప్రత్యేకంగా అభినందించి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. స్వామివారి శేషవస్త్రాన్ని ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి గోపాలరావు మాట్లాడుతూ స్వామివారికి స్థిరచరాస్థులు లేవని భక్తులు, దాతల యొక్క సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా స్వామివారి ఆలయం విరాజిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి అవమానం..

- దాష్టికానికి పాల్పడిన వ్యక్తులను తక్షణమే శిక్షించాలి : కె. తులసీబాబు..





**గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి అవమానం జరిగింది. కౌతవరం గ్రామంలో గుడివాడ -మచిలీపట్నం ప్రధాన రహదారికి పక్కనే ఉన్న గౌతు లచ్చన్న విగ్రహంపై గుర్తు తెలియని వ్యక్తులు బురద చల్లడంతో బీసీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లచ్చన్న విగ్రహంతో పాటుగా పక్కనే ఉన్న ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ ఫ్లెక్సి చించి వేసి దానిపై కూడా బురద చల్లిన దుండగులపై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ సంఘాల ఆందోళనకు ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, టిడిపి నాయకుడు కామేపల్లి తులసిబాబు, పలువురు కూటమి నాయకులు సంఘీభావంగా పాల్గొన్నారు. ఈ దాష్టికానికి పాల్పడినటువంటి వ్యక్తులను వెంటనే పట్టుకొని శిక్షించాల్సిందిగా పోలీసు వారిని తులసిబాబు ఈ సందర్భంగా కోరారు. ఘటనా స్థలానికి చేరుకున్న గుడ్లవల్లేరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా అర్ధరాత్రి వేళ ఆకతాయిలే బురద చల్లి ఉంటారని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.

## పంచవటీ కాలనీ గుడ్‌మన్ పేట, ట్యాంక్ రోడ్లు పరిశీలించిన అసిస్టెంట్ కమీషనర్




**గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** శ్రీయుత కమీషనర్, గుడివాడ పురపాలక సంఘము వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమీషనర్ శ్రీ పి. శ్రీనివాసరావు గారు పంచవటి కాలనీ, కాకతీయనగర్, రాజేంద్రనగర్ గుడ్మెన్ పేట ట్యాంక్ రోడ్డు కోతిబొమ్మ సెంటర్, బంటుమిల్లి రోడ్డు మరియు బస్టాండ్ రోడ్డులను పర్యవేక్షణ చేయుట జరిగినది. పంచవటి కాలనీలోని టీ స్టాల్ వారికి లిట్టరింగ్ చేసినందులకుగాను రూ.500/-లు జరిమానా విధించుట జరిగినది మరియు యం. మల్లికార్జునరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు సంబంధిత అడ్మిన్ సెక్రటరీలతో కలసి 2వ మరియు 3వ వార్డు సచివాలయముల పరిధిలోని ఆస్థిపన్ను మొండి బకాయిలు వసూళ్ళ కొరకు వెళ్ళుట జరిగినది. 2వ వార్డు సచివాలయమును కూడా తనిఖీ చేయుట జరిగినది.

## విద్యార్థులకు మానవ ప్రాణశక్తిపై అవగాహన సదస్సు



**గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యాన స్థానిక సైంట్ జోన్స్ అకేషనల్ జూనియర్ కళాశాల ఆవరణలో మానవ ప్రాణశక్తి కేంద్రాలు మరియు యోగశక్తిపై చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎస్పీ భారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా॥ మాకాల సత్యనారాయణ మాట్లాడుతూ మనిషి జీవించడానికి మరణించడానికి ప్రధాన కారణం ప్రాణశక్తి అని దానిని పెంపొందించుకునే శక్తి మనలోనే ఉందన్నారు. మానవ దేహంలో నిక్షిప్తమైన ఉన్న ప్రాణశక్తి కేంద్రాలను వాటిని క్రమం తప్పకుండా ఎలా వినియోగించుకోవాలనే అంశాన్ని వివరించారు. రాబోయే ఆరోగ్య ప్రపంచం ఆనందంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పట్టుసాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత వికాస్ పరిషత్ గుడివాడ అధ్యక్షులు దోరడ్ల శ్యామ్, క్యాంప్ కో-ఆర్డినేటర్ డా॥ పి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'స్పిరిట్' హిట్ మూవీగా నిలుస్తుంది- హీరో సుమన్





**విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** సామాజిక దృక్పథంతో దురాచారాలను ఎండగడుతూ తీసిన 'స్పిరిట్' మూవీ హిట్‌గా నిలుస్తుంది.ఒక రైతు మహిళ కుటుంబం తన జీవితంలో శ్రమించిన డబ్బంతా ఈ సినిమా లో పెట్టింది.కష్టపడిన వారికి ఎప్పుడైనా ఫలితం దక్కుతుంది. శ్రమజీవికి కష్టం, శ్రమ విలువ తెలుసు. అందుకే ఈ సినిమాను ఎంతో ప్రాణం పెట్టి తీశారు. ఖచ్చితంగా ఈ సినిమా అన్ని తరగతు ల ప్రేక్షకులను ఆకట్టుకుం టుందనే నమ్మకం నాకుంది. రాయలసీమ ప్రాంతం లో నేటికీ కొనసాగు తున్న మాతంగుల జీవన విధానంపై ఈ సినిమాను తీశారు. గ్రామాల్లో పెత్తందారు లు సాగించే దురా గతాలను కళ్లకు కట్టినట్లుగా ఈ సినిమా లో చూపించారు.అందరూ ఈ సినిమా ను ఆదరించాలి' అని నటుడు సుమన్ కోరారు. హర్రర్ జోనర్‌లో చెన్నెబోయిన చిన్న వెంకటస్వామి సమర్పణలో 8త్ వండర్ సినిమా బ్యానర్‌పై 'స్పిరిట్(ఈజ్ నాట్ వన్)' సినిమా త్వరలో విడుదల కానుంది.రవిబాబు, సత్యప్రకాష్, చిత్రం శ్రీ-ను తదితరులు ప్రధాన తారాగణం. రమ్య, ప్రియ, పింకీ నూతన పరిచయం. యూట్యూబ్‌లో రైతు నర్సమ్మ గురించి న వీడియోలు చూసి తానే హైదరాబాద్ కు పిలిపించుకుని 'స్పిరిట్' మూవీ పోస్టర్‌ను ఆవిష్కరించానన్నారు.నిర్మాత చెన్నెబోయిన వెంకటనర్సమ్మ, ఆమె భర్త చెన్నెబోయిన చిన వెంకటస్వామిలను అభినందించారు.ఈ సందర్భంగా నిర్మాత చెన్నెబోయిన వెంకట నర్సమ్మ మాట్లాడుతూ ఈ సినిమాలో మొత్తం మూడు పాటలు,రెండు ఫైట్లు ఉన్నాయ న్నారు. వాటిలో ఒక పాటను చిత్రం శ్రీను ఆలపించారన్నారు.ఈ సినిమాకు దర్శకత్వం సిహెచ్. వెంకటరవీంద్రనాథ్ (ఎంఎస్), సంగీతం సంతోష్ కావాలి, సినిమాటోగ్రఫీ పి.భరత్‌రాజ్‌కమల్, ఎడిటర్ కెవివై పాపారావు, పిఆర్ఒ బిగ్‌బ్యాంగ్ శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు.

## శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారిచే ఘంటసాల కు ఘన నివాళులు..





**గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** బుధవారం అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు గారి 102 వ జయంతి సందర్భంగా ఆయనకు శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఘనంగా నివాళులు ఆఫీసు దగ్గర గల విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ప్రెసిడెంట్ దంముడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు భాగవతుల కోదండపాణి గారి భార్య ఉమామ హేశ్వరి, మరియు గౌరవనీయులైన బండారు రాధాకృష్ణమూర్తి గారు, పల్లె బాట రాజా గారు, భాగవతుల చక్రవర్తి ఇతర సభ్యులు పాల్గొని ప్రసంగించి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్వము మా సంస్థ సభ్యుడైన కోదండపాణి గారితో సహా వెళ్లి ఘనంగా నివాళులు అర్పించే వాళ్ళము ఆయన గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించడం ఆయనకు కూడా జరిగినది ఇది మాకు కొంత బాధ కల్పించినది ఎందువలనంటే ఆయన లేకపోవడం మాకు చాలా లోటు శ్రీద్వారకా సాయి సేవా సమితి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు లు పేర్కొన్నారు.

**మాట మధురం.. పాట అమృతమయం :** పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని బుధవారం ఘంటసాల గారి 102 వ జయంతి సందర్భంగా పాత ఎల్ఐసి ఆఫీసు దగ్గర గల సుందరయ్య భవన్లో పశువు లేటి శ్రీనివాసరావు ఘంటసాల పీఠం ఆధ్వర్యంలో సంగీత విభావరి కళాకారులకు, కారిణులకు సన్మానము గావించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు ఆయన కీర్తిని కొనియాడారు. ఆయన చెప్పిన మాటలు, పాటల్లో ఉన్న మాధుర్యాన్ని ఓ సారి మన్నన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ గుడివాడ వైస్ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, పసుపులేటి శ్రీనివాసరావు, వాకర్స్ క్లబ్ ప్రముఖ వ్యక్తి మల్లిక్ గారు, నర్ర మహేష్ తిరుమలేశ్వరావు మరియు ఇతర కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కంకిపాడు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** కంకిపాడు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లోని వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ మండల అధికారి అశోక్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గంగూరు సబ్టేషన్ నందు 132/3 కెవి మర మ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 12: 00 వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కంకిపాడు సబ్ స్టేషన్ పరిధిలోని కంకిపాడు, మద్దూరు, ప్రొద్దుటూరు, ఉప్పలూరు, ఈడుపుగల్లు, కోలవెన్ను ,మారేడుమాక గ్రామాల్లో వ్యవసాయానికి వినియోగించే విద్యుత్తు అంతరాయం ఉంటుందని దీనికి రైతులు సహకరించాలని పేర్కొన్నారు.

## పాలకాయతిప్ప ప్రాథమిక పాఠశాలకు రూ.10వేలు విరాళం

- పూర్వ విద్యార్థులతో పాఠశాలల అభివృద్ధికి
- సహకరిస్తున్న నాగభూషణం మాస్టారు అభినందనీయులని ప్రశంసించిన యంఇఓ రామదాసు



**కోడూరు, డిసెంబర్ 5 (వార్తాప్రభ) :** పాలకాయతిప్ప ప్రాథమిక పాఠశాలలో గురు వారం మధ్యాహ్నం ప్లానింగ్ సమావేశం నిర్వహించారు. శనివారం నాడు జరగబోయే మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహణ గురించి యంఇఓ రామదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికై తన పూర్వ విద్యార్థుల సహకారంతో ఉల్లిపాలెం యుపి స్కూల్ లో పనిచేస్తున్న కాశీభొట్ల నాగభూషణం మాస్టారు రూ 7000/- యంఇఓ ద్వారా హెచ్.ఎమ్ పోతురాజు కు అందచేసారు.విద్యార్థులకు తన స్వంతనిధులు రూ.3000తో నాగభూషణం మాస్టారు నోట్ బుక్స్ అందచేసారు. తన పూర్వ విద్యార్థులకు ప్రేరణనిస్తూ మండలంలోని పలు పాఠశాలల మరియు హాస్టల్స్ యొక్క అభివృద్ధికి నాగభూషణం మాస్టారు కృషిచేస్తున్నారని యంఇఓ రామదాసు ప్రశంసించారు. పాఠశాల గార్డెన్ లో యంఇఓ రామదాస్ మొక్కను నాటారు. పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గోపాలకృష్ణ,వైస్ ఛైర్మన్ వెంకటరమణ, ఉపాధ్యాయులు పోతురాజు,వేణు మరియు గ్రామ పెద్దలు చిలకలపూడి అర్జునరావు, చెన్ను నాగ పోతురాజు, పిల్లల పేరెంట్స్ పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188